నమస్తే తెలంగాణ

వాతావరణం
గరిష్ఠం 29.6°
కనిష్ఠం 14.2°

నల్లగొండ

మంగళవారం 2, జనవరి 2018 ntnews.com ntnalgonda.com పేజీలు : 16



జిల్లాకేంద్రంలో మంత్రి జగదీష్‌రెడ్డికి కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలుపుతున్న కలెక్టర్ గౌరవ్ ఉప్పల్, చిత్రంలో ఎస్పీ శ్రీనివాస్‌రావు, ఎమ్మెల్యే వీరేశం, బండా నరేందర్‌రెడ్డి, కంచర్ల తదితరులు

నూతనోత్సాహం



చింతపల్లి మండలంలో బుస్తాబైన సాయిబాబ ఆలయం



- 2018 సంవత్సరానికి ఘన స్వాగతం
- అంబరాన్నంటిన 'నూతన' వేడుకలు
- ఆలయాలకు పోటెత్తిన భక్తులు
- విందు, వినోదాలతో కాలక్షేపం
- తగ్గిన క్రైం.. ఫలించిన పోలీస్ శాఖ వ్యూహం

నూతన సంవత్సర సంబురాలు అంబరాన్నంటాయి. విందు, వినోద కార్యక్రమాలు ఏర్పాటు చేసుకుని 2018 సంవత్సరాన్ని జిల్లా ప్రజలు ఘనంగా స్వాగతించారు. కొత్త ఏడాదిని సరికొత్తగా ప్రారంభించాలనే ఉద్దేశంతో ఇష్టదైవాలను దర్శించుకున్నారు. మిత్రులు, బంధువులకు వాట్సప్, ఫేస్‌బుక్ ద్వారా మెసేజ్‌లు పంపుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి జిల్లాకేంద్రంలోని తన కార్యాలయంలో కేక్ కట్ చేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి బొకేలు, మొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇదిలా ఉండగా పోలీస్‌శాఖ వ్యూహం ఫలించి వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుగడంతో పాటు డిసెంబర్ 31జీరో యాక్సిడెంట్ నైట్‌గా నిలిచింది. జిల్లా వ్యాప్తంగా 200పైగా డ్రంక్ అండ్‌డ్రైవ్ కేసులు నమోదయ్యాయి.

– నల్లగొండ కల్చరల్



నల్లగొండ : వీటీకాలనీలోని వేంకటేశ్వర ఆలయంలో యువతుల పూజలు

– లోపలి పేజీల్లో..

నిరంతర వెలుగులు

నిరూపించాం

- 24లక్షల వ్యవసాయ మోటార్లకు ఉచిత విద్యుత్
- లైన్‌మెన్ నుంచి సీఎండీ వరకు అందరి కృషి ఫలితమే
- 24గంటల ఉచిత విద్యుత్‌ను ప్రారంభించిన మంత్రి జగదీష్‌రెడ్డి



ఆదివారం అర్ధరాత్రి చివ్వెంల మండలం కోమటికుంటలో 24గంటల విద్యుత్‌ను ప్రారంభిస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి

16లో..

- ఇజ్రాయిల్ పర్యటనకు 65మంది వ్యవసాయ అధికారులు
- ఇప్పటికే పాస్‌పోర్టులు, వీసాలు తీసుకున్న ఎంపిక బృందం
- 15రోజుల పర్యటనలో క్షేత్రస్థాయి పరిశీలన...
- వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు



ఇజ్రాయిల్‌లో టమోట సాగు

ఆధునిక వ్యవసాయంపై అధ్యయనం

స్వల్ప భూమి, తక్కువ నీటితో ఎక్కువ దిగుబడి.. వెరసి వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులకు ఇజ్రాయిల్ దేశం కేరాఫ్‌గా నిలిచింది. అక్కడి ఆధునిక వ్యవసాయ పోకడలపై అధ్యయనం చేయడం ద్వారా జిల్లాలోనూ రైతులకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయాధికారులను పంపడానికి సిద్ధమైంది. పక్షం రోజుల పర్యటనకు రాష్ట్ర వ్యాప్తంగా వెయ్యిమంది ఎంపిక కాగా జిల్లా నుంచి 65మందికి అవకాశం దక్కింది. ఏఓలు, ఏడీఏలు, వ్యవసాయ శాఖలో అంతర్భాగమైన ఆత్మ, ఎఫ్‌టీసీ శాఖల నుంచి ఎంపికైన అధికారులు ఇప్పటికే పాస్‌పోర్టులు, వీసాలు సిద్ధం చేసుకుంటున్నారు.

– నల్లగొండ, నమస్తే తెలంగాణ

వివరాలు 14లో..

దివ్యాంగులకు సర్కారు కానుక

3లో..

- వివాహ ప్రోత్సాహకం రెట్టింపు
- రూ.50వేల నుంచి లక్షకు పెంపు
- హర్షం వ్యక్తం చేస్తున్న దివ్యాంగులు

దివ్యాంగులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతన సంవత్సర కానుక ప్రకటించింది. సకలాంగులు వివాహం చేసుకుంటే ఉపాధి కోసం ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాన్ని రెట్టింపు చేస్తూ సంబంధిత ఫైల్‌పై సీఎం కేసీఆర్ సంతకం చేశారు. గత పాలకులు నెలకు రూ.500 పింఛన్‌తో చేతులు దులుపుకోగా.. నేడు ఆర్థిక భరోసాతో పాటు ఆత్మస్థయిర్యం పెంపు దిశగా తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్ రూ.1500 పెంచడంతోపాటు అనేక పథకాలను ప్రకటించి వారి సంక్షేమానికి తోడ్పాటు అందిస్తున్నది. ఉపకార వేతనాలు, ఉపకరణాలు సమకూర్చుతున్నది. వివాహ ప్రోత్సాహకం రూ. 50 వేల నుంచి లక్షకు పెంచడంపై దివ్యాంగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

– నీలగిరి

క్రైం ఖబర్

పోలీస్ అధికారుల ఫోన్ నెంబర్లు

ఎస్పీ	శ్రీనివాసరావు	9440795600
ఏఎస్పీ	పద్మనాభరెడ్డి	9440795601
శంకరయ్య(నల్లగొండ)	ఎక్సైజ్ సూపరింటెండెంట్	9440902629
శ్రీనివాసరావు	ఏఆర్ డీఎస్పీ	9440795609
మనోహర్	ఇంటెలిజెన్స్ డీఎస్పీ	9440700191
ప్రభాకర్	ఏసీబీడీఎస్పీ(నల్లగొండ)	7382625525
అనురాధ	సీఐ మహిళా పోలీస్‌స్టేషన్	9440795651
సుధాకర్	నల్లగొండ డీఎస్పీ	9440795655
శ్రీనివాస్	మిర్యాలగూడ డీఎస్పీ	9440795636
రవికుమార్	దేవరకొండ డీఎస్పీ	9440795638
ఆదిరెడ్డి	ట్రాఫిక్‌సీఐ(నల్లగొండ)	9440795624
శ్రీనివాస్	వన్‌టౌన్ సీఐ(నల్లగొండ)	9440795631

whats app no. 9100941400

Nalgonda District Police

తక్షణ పోలీస్ సాయానికి 100కు డయల్ చేయండి

వివాహేతర సంబంధానికి అడ్డొస్తున్నాడని..

- ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసిన భార్య
- నిందితులకు రిమాండ్



వివరాలు వెల్లడిస్తున్న సీఐ శివరాంరెడ్డి

కొండమల్లేపల్లి : వివాహేతర సంబంధానికి అడ్డొస్తున్నాడని ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసిన భార్యను, ప్రియుడిని పోలీసులు సోమవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ శివరాం రెడ్డి వివరాలను వెల్లడించారు. మండల పరిధిలోని చెన్నారం గ్రామ పంచాయతీ ఏపూర్‌తండాలో గత నెల 28న రమావత్ సోమా(33) భార్య భారతి చేతిలో హత్యకు గురయ్యాడు. కాగా సోమా బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేయగా ఆమెను అదుపులోకి తీసుకొని విచారణ జరిపారు. భర్త, కుమారుడితో తండాలో నివసిస్తున్న భారతి అదే తండాకు చెందిన వరుసకు బావ అయ్యే రమావత్ శివతో వివాహేతర సంబంధం పెట్టుకుంది. ఈ విషయాన్ని పసిగట్టిన భర్త సోమా ఆమెను పలుమార్లు మందలించాడు. దీంతో తన వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని భర్తను హతమార్చాలని పన్నాగం పన్నింది. గత నెల 28న రాత్రి 8 గంటల ప్రాంతంలో మద్యం సేవించిన సోమా భార్య భారతి, కుమారుడు మహేష్‌తో గొడవపడి నిద్రపోయాడు. ఇదే అదునుగా భావించిన భారతి ప్రియుడు శివకు ఫోన్ చేసి బహిర్భూమికని వెళ్లి భర్త సోమాను చంపడానికి ప్లాన్ సిద్ధం చేసుకున్నారు. అనంతరం అర్ధరాత్రి 1 గంట సమయంలో భారతి వద్దకు వచ్చిన శివ మంచంపై నిద్రిస్తున్న సోమాను గట్టిగా గొంతును నులమగా భారతి ముఖంపై బొంతను వేసి అణచివేసింది. దీంతో ఊపిరాడక సోమా చనిపోయాడు. అనంతరం సోమా నిద్రలోనే చనిపోయినట్లు నమ్మించే ప్రయత్నం చేసింది. బంధువులకు అనుమానం వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అదుపులోకి తీసుకొని విచారించగా భారతి నేరం అంగీకరించింది. పోలీసులు భారతి, శివను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపిస్తున్నట్లు సీఐ తెలిపారు. కేసును చేధించిన ఐడీ పార్టీ సిబ్బంది హేమునాయక్, ప్రభాకర్, రవీందర్, నరేష్, సైదులును సీఐ అభినందించారు. కార్యక్రమంలో కొండమల్లేపల్లి, గుడిపల్లి ఎస్‌ఐలు శంకర్‌రెడ్డి, శ్రీనివాస్, ఏఎస్‌ఐ హన్మంతరావు, పీసీలు శ్రీనివాస్, మల్లికార్జున్‌రావు పాల్గొన్నారు.

మనస్తాపంతో వివాహిత ఆత్మహత్య

కుడకుడరోడ్డు : భర్త దూరంగా ఉంటున్నాడని మనస్తాపం చెంది గన్నేరు పప్పు తిని వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన సూర్యాపేట జిల్లాకేంద్రంలోని తాళ్ల గడ్డలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తాళ్ల గడ్డకు చెందిన ఆకుల అనూష(20) టీటీసీ చివరి సంవత్సరం చదువుతుంది. గత 9నెలల క్రితం తన దగ్గరి బంధువైన ఆకుల రమేష్‌తో వివాహం జరిగింది. మొదటి నుంచే రమేష్ ఉద్యోగరీత్యా జమ్ము కాశ్మీర్‌లో జవాన్‌గా పని చేస్తున్నాడు. భర్త దూరంగా ఉంటున్నాడని మనస్తాపం చెందిన అనూష సోమవారం గన్నేరుపప్పు తిని ఆత్మహత్య చేసుకుంది. గమనించిన కుటుంబసభ్యులు దవాఖానకు తరలించే లోపు మృతి చెందింది. మృతదేహాన్ని ఇంటికి చేర్చి జమ్ము కాశ్మీర్‌లో ఉన్న భర్తకు సమాచారం అందించినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. మృతురాలి తండ్రి పుల్లయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ క్రాంతికుమార్ తెలిపారు.

డ్రంక్‌అండ్‌డ్రైవ్‌లో 11మంది అరెస్టు

మేళ్లచెర్వు : నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని ఆదివారం రాత్రి మండల కేంద్రంలో నిర్వహించిన వాహన తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ 11 మంది పట్టుబడ్డట్లు ఎస్‌ఐ సత్యనారాయణ సోమవారం తెలిపారు. మంగళవారం వారిని కోర్టుకు రిమాండ్ చేయనున్నట్లు తెలిపారు.

చౌటుప్పల్ రూరల్ : డ్రంక్‌అండ్‌డ్రైవ్‌లో 34మంది వాహనాదారులు పట్టుబడినట్లు చౌటుప్పల్ ట్రాఫిక్ ఎస్‌ఐ మధుసూదన్ తెలిపారు. చౌటుప్పల్ మండలవ్యాప్తంగా ఆదివారం రాత్రి 10గంటనుంచి 2.00గంటల వరకు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 8దిచక్రవాహనాలు, 4లారీలు, 6డీసీఎంలు, 16 కార్లు పట్టుబడినట్లు ఎస్‌ఐ తెలిపారు.

దాడికి పాల్పడిన వ్యక్తిపై కేసు

చౌటుప్పల్ రూరల్ : ట్రాక్టర్ యజమానిపై దాడికి పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదైన సంఘటన మండలంలో సోమవారం చోటు చేసుకుంది. ఎస్‌ఐ నవీన్‌బాబు తెలిపిన వివరాల ప్రకారం.. మండలపరిధిలోని జైకేసారం ప్రంచాయతీపరిధిలోని అస్సోనిగూడేనికి చెందిన ట్రాక్టర్ యజమాని నీళ్ల లింగస్వామి ఓ రైతు పొలం దున్నుతుండగా పక్కన ఉన్న మరో రైతు ఆకిటి నర్సింహ తన పొలం కూడా దున్నాలని కోరాడు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ క్రమంలో లింగస్వామిపై నర్సింహ దాడికి పాల్పడ్డాడు. లింగస్వామి ఫిర్యాదు మేరకు నర్సింహపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

తాటిచెట్టు పైనుంచి పడి గీత కార్మికుడికి తీవ్రగాయాలు



చికిత్స పొందుతున్న నర్సింహగౌడ్

భువనగిరిరూరల్ : ప్రమాదవశాత్తు తాటిచెట్టు పైనుంచి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని రాయగిరిలో సోమవారం చోటు చేసుకుంది. కుటుంబసభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. రాయగిరికి చెందిన జువ్వగాని నర్సింహగౌడ్ రోజు మాదిరిగానే తాటిచెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు జారి కిందపడ్డాడు. ఈ ఘటనలో నర్సింహగౌడ్‌కు తీవ్రగాయాలు కావడంతో చికిత్స నిమిత్తం భువనగిరి ప్రభుత్వ దవాఖానకి తరలించారు.

రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరికి తీవ్రగాయాలు



తాయమ్మకు బస్టాండ్‌లో చికిత్స అందిస్తున్న 108 ఈఎమ్టీ వెంకటయ్య

మిర్యాలగూడ రూరల్ : ఆర్టీసీ బస్సు కిందపడి వృద్ధురాలు కాలుకు తీవ్రగాయాలైన సంఘటన మిర్యాలగూడ ఆర్టీసీ బస్టాండ్‌లో సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు, డిపో సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామానికి చెందిన మజ్జిగపు తాయమ్మ బంధువుల ఇంటికి వెళ్లేందుకు బస్టాండ్‌కు చేరుకుంది. ఈ క్రమంలో బస్సు ఎక్కేందుకు ప్రయత్నించి జారిపడింది. ఇది గుర్తించని డ్రైవర్ బస్సును వెనక్కి తీయడంతో సదరు మహిళ ఎడమ కాలుపై ముందు చక్రం ఎక్కి తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు 108కు సమాచారం అందించడంతో బస్టాండ్‌కు చేరుకున్న ఈఎమ్టీ వెంకటయ్య, పైలెట్ జానకిరాములు వృద్ధురాలిని చికిత్స అందించి అనంతరం ప్రభుత్వ ఏరియా దవాఖానకు తరలించారు. బాధిత కుటుంబ సభ్యులు జక్కారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు టూటౌన్ పోలీసులు తెలిపారు.

ఆగి ఉన్న లారీని ఢీకొన్న బైకు.. ఒకరికి తీవ్రగాయాలు

అనంతగిరి : ఆగి ఉన్న లారీని బైకు ఢీకొట్టడంతో వ్యక్తికి తీవ్రగాయాలైన సంఘటన మండల పరిధిలోని తమ్మరబండపాలెం స్టేజీ దగ్గర సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. అనంతగిరి మండలం శాంతినగర్‌కు చెందిన సురభి స్టాలిన్ కోదాడలోని హెయిర్‌సెలూన్‌లో పని చేస్తున్నాడు. సోమవారం పని ముగించుకొని సాయంత్రం బైకుపై శాంతినగర్‌కు వస్తున్నాడు. తమ్మరబండపాలెం స్టేజీ సమీపంలోకి రాగానే పెట్రోల్‌బంకు వద్ద రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీని వెనక నుంచి ఢీకొట్టాడు. ఈ ఘటనలో స్టాలిన్ తలకు తీవ్రగాయాలు కావడంతో స్థానికులు కోదాడ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అక్కడ నుంచి మెరుగైన చికిత్స కోసం హైదరబాద్‌కు తరలించినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. ఈ విషయంపై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.



తీవ్రంగా గాయపడ్డ స్టాలిన్

చికిత్స పొందుతూ విద్యార్థి మృతి

రాజాపేట : పురుగులమందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడిన విద్యార్థి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన హైదరాబాద్‌లోని గాంధీ దవఖానలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజాపేట మండలంలోని రఘునాథపూరానికి చెందిన బత్తిని పరమేశ్వర్, లక్ష్మి దంపతుల కుమారుడు బత్తిని ధనుష్‌కుమార్(14) ఆలేరు ఎవరెస్టు పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. గత కొంత కాలంగా మానసికంగా బాధపడుతూ డిసెంబర్ 28న తన వ్యవసాయ బావి వద్ద పురుగులమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించి కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని గాంధీ దవఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. మృతుడు తండ్రి పరమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదె చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ బీసన్న తెలిపారు.

మృతదేహం ఆచూకీ లభ్యం

చౌటుప్పల్ రూరల్‌: గత నెల 31న మండలంలోని అంకిరెడిగూడెం పంచాయతీపరిధిలోని జిల్లెడుచెల్క చెట్ల పొదల్లో లభించిన గుర్తు తెలియని మృతదేహం ఆచూకీ లభ్యమైంది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాద్ జిల్లా ఆడ్డాకుల మండలం రాచాల గ్రామానికి చెందిన కమ్మరి రాజు(32)గా పోలీసులు గుర్తించారు. ఇతను గత కొంతకాలంగా హైదరాబాద్‌లోని కర్మన్‌ఘాట్‌లో వడ్రంగి పనిచేస్తూ అక్కడే నివాసముంటున్నాడు. మృతుకి గల కారణాలు ఇంకా తెలియరాలేదని పోలీసులు తెలిపారు.

రెండు బైకులు ఢీ.. ఒకరు మృతి

నల్లగొండక్రైం : రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొని ఒకరు మృతి చెందిన సంఘటన నల్లగొండలోని హైదరాబాద్‌రోడ్డులోని లక్ష్మీగార్డెన్స్ వద్ద సోమవారం రాత్రి చోటు చేసుకుంది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆర్జాలబావికి చెందిన రాపాల శ్రీను(30) బైకుపై వెళ్తుండగా మరో బైకు ఎదురుగా ఢీకొట్టింది. ఈ ఘటనలో శ్రీను అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. రూరల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ దవాఖానకి తరలించారు. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్‌ఐ రాములు తెలిపారు.

గడ్డివాము దగ్ధం

భువనగిరిరూరల్ : ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధమైన సంఘటన మండలంలోని అనాజీపురం గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన జనగాంస్వామి ఇంటి సమీపంలో గడ్డివాము ఉంచాడు. ఈ క్రమంలో గడ్డికి మంటలు అంటుకొని గడ్డివాము పూర్తిగా దగ్ధమైంది. రూ.20వేలు నష్టం వాటిల్లినట్లు బాధితుడు తెలిపాడు.

దివ్యాంగులకు 'నూతన' కానుక

- వివాహ ప్రోత్సాహం రెట్టింపు
- రూ.50వేల నుంచి రూ.లక్షకు పెంపు
- హర్షం వ్యక్తం చేస్తున్న దివ్యాంగులు

నీలగిరి : దృఢ సంకల్పానికి, ఆత్మ విశ్వాసం తోడైతే జీవితంలో ఎదగడానికి అంగవైకల్యం ఏమాత్రం అడ్డుకాదని నిరూపిస్తూ వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించే దిశగా తెలంగాణ సర్కారు అడుగులు వేస్తోంది. దివ్యాంగులకు తెలంగాణ ప్రభుత్వం చేయూత నివ్వడంతో వారిలో ఆత్మస్థైర్యం మరింత పెరుగుతుంది. పేదింటి అడపిల్లకు తెలంగాణ ప్రభుత్వం అందజేస్తున్న కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకాలతోపాటుగా దివ్యాంగులను వివాహం చేసుకున్న వారికి ప్రోత్సాహకాన్ని రెట్టింపు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దివ్యాంగులను సకలాంగులు వివాహం చేసుకుంటే రూ.50వేలు ప్రోత్సాహం అందజేస్తున్న రాష్ట్రప్రభుత్వం దానిని రెట్టింపు చేసింది. ఇక నుంచి నూతన సంవత్సరంలో రూ.లక్షకు పెంచి దివ్యాంగులకు సీఎం కేసీఆర్ అసరాగా నిలుస్తున్నారు. దీంతో జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఆడపిల్లలు ఉన్న తల్లిదండ్రులు సీఎం రుణం తీర్చుకోలేనిదని.. పదికాలల పాటు చల్లగా ఉండాలని దీవేనలు అందజేస్తున్నారు.

దివ్యాంగులంటే...

వికలాంగులుగా గుర్తించబడాలంటే పూర్తి అంధత్వం.. అతి తక్కువ చూపు కలిగి ఉండడం... వినికిడి లేదా మాట్లాడడంలో లోపం, శారీరక(చలన)లోపం, బుద్ది మాంధ్యత(మానసిక వికలాంగులు), మానసిక రోగం, కుష్టువ్యాధి నయమైన వారు కూడా దివ్యాంగులుగా గుర్తించబడతారు. జిల్లాలో వికలాంగులకు చేయూత నివ్వడం కోసం 1987లో వికలాంగుల సంక్షేమ శాఖ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. నాటి నుంచి ప్రత్యేక విభాగంగా ఈ కార్యాలయం పనిచేస్తుంది. వికలాంగుల సంక్షేమ శాఖ ద్వారా పూర్తి అంధత్వం, తక్కువ చూపుకలిగి ఉన్న వారికి, కుష్టువ్యాధికి గురైన వారికి, మాట్లాడలేని, వినికిడి లోపం ఉన్నవారి, బుద్ధిమాంధ్యం, మానసిక రోగం, మరుగుజ్జులకు, ఫ్లోరోసిస్, వికలాంగుల బాధితులకు ప్రభుత్వం అమలు చేసే ఆర్థిక సాయాన్ని అధికారులు అందజేస్తున్నారు.

రెట్టింపు అయిన వివాహ ప్రోత్సాహం...

దివ్యాంగులను వివాహం చేసుకున్న సకలాంగులకు ప్రభుత్వం వారిని ప్రోత్సహించేందుకు నగదు ప్రోత్సాహకంగా రూ.50వేల అందజేస్తుంది. గత కొన్నేళ్లుగా పెండింగ్‌లో ఉన్న వివాహ ప్రోత్సాహకాలను తెలంగాణ ప్రభుత్వం విడుతల వారీగా అందజేస్తూ వారి అభివృద్ధికి దోహద పడుతుంది. ఉమ్మడి జిల్లాలో 272 జంటలకు వివాహ ప్రోత్సాహకాల కింద రూ.కోటి 36లక్షలను 2017 డిసెంబర్ 3న ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా విడుదలచేశారు. గతంలో విద్యాంగులను సకాలంగులు వివాహం చేసుకుంటే సీమాంధ్ర పాలకులు కేవలం రూ.3వేల ప్రోత్సాహకాన్ని అందజేశారు. వికలాంగులు అనేక పోరాటాలు చేసి దానిని రూ.10వేలకు ఆ తరువాత 2012లో రూ.50వేలకు ఇచ్చేవిధంగా పెంచుకున్నారు. 2012 నుంచి దివ్యాంగులకు వివాహ ప్రోత్సాహం రూ.50వేలు అందజేశారు. అవికూడా వివాహమైన ఎన్నో సంవత్సరాలకు ఇచ్చేవారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ సారథ్యంలోని సర్కారు గత పాలకులు పెండింగ్‌లో ఉంచిన వివాహ ప్రోత్సాహకాలను అందజేశారు. పరిపాలన సౌలభ్యం కొరకు ఏర్పాటు చేసిన నూతన జిల్లాల్లో 2016-17ఆర్థిక సంవత్సరంలో సుమారు 359 మంది దివ్యాంగులు వివాహ ప్రోత్సాహకానికి దరఖాస్తు చేసుకుంటే రూ. కోటి 99లక్షల 50వేలు అందజేసింది. ఈ ఆర్థిక సంవత్సరం ఇప్పటి వరకు సుమారు 40 మంది దివ్యాంగులు వివాహ ప్రోత్సాహకాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. అవి కూడా ప్రగతిలో ఉన్నాయి.

పింఛన్లు...

దివ్యాంగులకు ప్రభుత్వం డీఆర్డీఏ ద్వారా పింఛన్లను అందజేస్తుంది. గతంలో వికలాంగులకు రూ.200పింఛన్ ఇవ్వగా ప్రస్తుత తెలంగాణ ప్రభ్వుతంలో సీఎం కేసీఆర్ రూ.1500లకు పెంచడంతో దివ్యాంగులు సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 28,709 మందికి ప్రతినెలా పింఛన్లు అందజేస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో పింఛన్లు 20,029, యాదాద్రి-భువనగిరి జిల్లాలో 1566 మంది మొత్తం కలిపి ఉమ్మడి జిల్లాలో 50,304 మంది దివ్యాంగులు వికలాంగుల పింఛన్లు పొందుతున్నారు.

జిల్లాలో 17 బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ...

జిల్లాలోని వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న17 పోస్టులను గుర్తించిన యంత్రాంగం ఆపోస్టుల భర్తీకి ఏప్రిల్‌లో నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ నోటిఫికేషన్‌లో 11 విభాగాలకు సంబంధించిన పోస్టులకు సుమారు 600దరఖాస్తులు వచ్చాయి. వాటిని పరిశీలించి మెరిట్ జాబితాను జిల్లా అధికారులు తయారు చేశారు. మెరిట్‌లో ఎంపికైన అభ్యర్థులకు రాష్ట్రస్థాయిలో హైదరాబాద్‌లో వైద్య పరీక్షలు(వికలాంగత్వం నిర్ధారణ) నిర్వహణకు నివేదిక పంపారు. ఆ నివేదిక వచ్చిన వెంటనే నియమాక పత్రాలు అందజేయనున్నారు.

నల్లగొండ జిల్లాలో...

2017-18లో సాధించిన ప్రగతి నివేదిక...

క్ర.సం. పథకం పేరు	మంజూరు చేసినవి	ఖర్చు (రూ.లక్షల్లో)
1. మూడు చక్రాల రిక్షాలు	300	16.65
2. తోపుడు బండ్లు (వీల్ చైర్స్)	20	1.20
3.చంక కర్రలు	145	1.45
4. ల్యాప్‌ట్యాప్‌లు	13	3.51
5.వివాహ ప్రోత్సాహకాలు	170	85.00
6.వ్యక్తిగత రుణాలు	77	30.75
7 స్వయం సహాయక సంఘాలు	135	291.54
8.స్త్రీ నిధి రుణాలు	27	19.21
9. ఐహెచ్‌హెచ్‌ఎల్ రుణాలు	100	12.00
మొత్తం	984	461.31

ప్రతి దివ్యాంగుడికి చేయూత



జిల్లాలో ఉన్న ప్రతి దివ్యాంగుడికి చేయూత నిచ్చేందుకు వికలాంగుల సంక్షేమ శాఖ కృషి చేస్తుంది. వారిని అన్ని రకాలుగా ఆదుకునేందుకు ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాల మేరకు పనిచేస్తున్నాం. జిల్లాల పునర్వీభజనలో భాగంగా వికలాంగుల శాఖ మహిళా శిశు సంక్షేమ శాఖలో విలీనమైంది. దివ్యాంగులను సకలాంగులు వివాహం చేసుకుంటే ప్రోత్సాహంతోపాటు వివిధ పథకాలు మంజూరు చేస్తున్నాం. ప్రభుత్వం ప్రోత్సాహకం రూ.50వేల నుంచి రూ.లక్షకు పెంచుతూ జారీ చేసిన ఉత్తర్వులు అందాయి. ఇంకా పూర్తి స్థాయిలో మార్గదర్శకాలు రాలేదు.

– బీపీ పుష్పలత, మహిళాశిశు వికలాంగుల మరియు వయో వృద్ధుల సంక్షేమశాఖ అధికారి

సంతోషంగా ఉంది..



దివ్యాంగులను సకలాంగులు వివాహం చేసుకంటే అందజేసే ప్రోత్సాహకాన్ని ప్రభుత్వం రెట్టింపు చేయడం సంతోషంగా ఉంది. ప్రభుత్వ ప్రోత్సాహంతో ఉపాధి పొందవచ్చని సీఎం కేసీఆర్ భరోసా ఇచ్చే ప్రకటన చేశారు. గతంలో స్వయం ఉపాధికోసం రూ.50వేలు సరిపోక అప్పు చేయాల్సి వచ్చేది. ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం రూ.లక్ష అందజేయాలని నిర్ణయించడం సంతోషంగా ఉంది. సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటాం.

–జక్కల నగేష్, అప్పాజీపేట, నల్లగొండ



మంత్రికి మొక్క అందజేస్తున్న ఎమ్మెల్యేలు వీరేశం, కిశోర్, బండా



మంత్రికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న మాలే శరణ్యారెడ్డి, తదితరులు

అంబరాన్నంటిన 'నూతన' వేడుకలు

- జిల్లా వ్యాప్తంగా వేడుకలు
- పాల్గొన్న మంత్రి, కలెక్టర్, ఎస్పీ, ప్రజాప్రతినిధులు

నల్లగొండకల్చరల్: నూతన సంవత్సర సంబురాలు సోమవారం జిల్లాలో అంబరాన్నంటేలా సాగాయి. అన్ని చోట్ల సందడి నెలకొనగా వేడుకల్లో మంత్రి జగదీష్‌రెడ్డితో పాటు కలెక్టర్, ప్రజాప్రతినిధులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. మరో వైపు యువత ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆలయాల్లో భక్తులు కిక్కిరిశారు. నల్లగొండలోని రామగిరిలో గల సీతారామచంద్రస్వామి ఆలయంలో కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ దంపతులు పూజలు చేశారు. అదే విధంగా మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి జగదీష్‌రెడ్డి కేక్ కట్‌చేశారు. మంత్రికి తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు గాదరి కిశోర్‌కుమార్, వేముల వీరేశంతో పాటు పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగ సంఘాల నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నకిరేకల్‌లో వేముల వీరేశం పాల్గొనగా అన్ని ప్రాంతాల్లో ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



కేక్‌కట్ చేస్తున్న కలెక్టర్, జేసీ



పుష్పగుచ్ఛం అందజేస్తున్న జిల్లా జడ్జి తిరుమల్‌రావు



చైల్డ్ కేర్ సెంటర్‌లో చిన్నారులకు భోజనం వడ్డిస్తున్న మంత్రి సతీమణి సునీత

ఫలించిన పోలీసుల వ్యూహం

- జీరో యాక్సిడెంట్ నైట్‌గా డిసెంబర్ 31
- 200 పైగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు

నల్లగొండక్రైం : కొత్త ఏడాది జిల్లాకు ఆనందాన్ని పంచింది. డిసెంబర్ 31 రాత్రి వేడుకల నేపథ్యంలో జిల్లా పోలీసులు రచించిన వ్యూహం ఫలించింది. నూతన సంవత్సర స్వాగత వేడుకలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా జరిగాయి. ఒక్క ప్రమాదం కూడా జరుగకుండా జీరో యాక్సిడెంట్ నైట్‌గా నమోదై అందరికి సంతోషాన్ని కలిగించింది. శాంతిభద్రతల విభాగం అధికారులతో పాటు ట్రాఫిక్ పోలీసులు ఆదివారం రాత్రి విధుల్లోనే ఉన్నారు. జిల్లాలోని పలు జాతీయ రహదారులతో పాటు పట్టణాల్లో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించారు. మద్యం తాగి వాహనం నడపడం, దురుసుగా డ్రైవింగ్ చేయడం, మితిమీరిన వేగం, పరిమితికి మించి వాహనంపై ప్రయాణాలు లాంటి వాటిపై పోలీస్‌లు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. గతంలో జరిగిన ఘటనలను దృష్టిలో ఉంచుకుని ముందు జాగ్రత్త చర్యగా పట్టణంలో వన్‌వే మార్గంతో పాటు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. పట్టణంలోని హైదరాబాద్‌రోడ్డు, దేవరకొండరోడ్డు, ప్రకాశంబజార్‌లో వాహనాలను వన్‌వేలోనే నడిపేలా చర్యలు తీసుకున్నారు. ప్రధాన రహదారుల్లో బారికేడ్లు ఏర్పాటు చేసి వాహన చోధకుల వేగానికి కళ్లెం వేశారు. అధికారులు తీసుకున్న చర్యలతో డిసెంబర్ 31ప్రశాంతంగా ముగిసింది. సోమవారం తెల్లవారుజామున 4 గంటల తర్వాత సాధారణ ట్రాఫిక్ నిర్వహించారు.

తాగి ఇలా చిక్కారు...

ఇయర్ ఎండింగ్‌లో పట్టణంలో 220పైగా మద్యం తాగి వాహనాలు నడుపుతూ చిక్కారు. ప్రత్యేక డ్రైవ్ చేపట్టిన పోలీసులు ప్రమాదాలు జరుగకుండా ఉండేందుకు మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 220మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. దీంతో వేడుకలు ప్రశాంతంగా.. ప్రమాదాలు జరుగక పోవడంతో పోలీసులు, ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. పోలీసులు ముందు చర్యలు తీసుకోవడంతో సఫలీకృతులయ్యారు.

నాగార్జునసాగర్
ntnews.com ntnalgonda.com

వరినారును వణికిస్తున్న చలి

- నిలిచిన ఎదుగుదల
- ఆందోళనలో రైతులు

(త్రిపురారం)

చలి తీవ్రత విపరీతంగా పెరగడంతో వరినారు ఎదుగుల నిలిచిపోతున్నది. దీంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. ఈ రబీలో ప్రస్తుతం నాగార్జునసాగర్ ఎడమకాల్వ ద్వారా సాగునీరు విడుదల అవుతుండడంతో మండలంలో చాలామంది రైతులు బోర్లు, బావుల ఆధారంగా వరి సాగుకు సన్నద్ధమయ్యారు. నార్లు పోసుకొని నెల రోజులు అవుతుండడంతో తమ వ్యవసాయ భూములను దమ్ము చేసి నాటు వేయడానికి సిద్ధం చేసుకున్నారు. అయితే 20 రోజుల నుంచి చలితీవ్రంగా ఉండడంతో విత్తనాలు సరిగ్గా మొలకెత్తడం లేదని, కొద్దిపాటి విత్తనాలు మొలకెత్తినప్పటికీ కూడా వాటిలో ఎదుగుదల సరిగ్గా లేదని రైతులు వాపోతున్నారు. అంతేగాకుండా రాత్రి సమయాల్లో మంచు బాగా కురుస్తుండడంతో నారుమడులు ఎర్రగా మారుతున్నాయని రైతులు తెలుపుతున్నారు. చలి తీవ్రత నుండి నారుమళ్లను రక్షించుకునేందుకు, నారు ఎదుగుదలకు సంబంధిత అధికారులు, వ్యవసాయ నిపుణులు తగు సూచనలు ఇవ్వాలని కోరుతున్నారు.


చలి కారణంగా పెరుగుదల సరిగా లేని నారుమడి

నారుమడులపై పాలిథిన్ కవర్లను కప్పాలి

రాత్రి సమయాల్లో నారుమడులపై పాలిథిన్ కవర్లను కప్పి ఉంచాలి. వరినారుకు బోరునీటిని మాత్రమే పెట్టాలి. నారుమడులలో జింక్‌ను వేసుకోవాలి. ఎదుగుదల సరిగ్గా లేని నారుమడులకు 5 సెంట్ల నారుమడికి 19,19,19 ని 100 గ్రాములు 20 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

– సరిత, మండల ఇన్‌చార్జి ఏఓ, త్రిపురారం


పశువుకు టీకా వేస్తున్న పశువైద్యాధికారి అశోక్‌కుమార్

గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు తప్పనిసరి : అశోక్‌కుమార్

గుర్రంపోడు : పశువుల్లో గాలికుంటు వ్యాధులు రాకుండా ఉండేందుకు రైతులు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని మండల పశువైద్యాధికారి అశోక్‌కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని తాణేదార్‌పల్లిలో 486 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశుపోషణపై రైతులు దృష్టి సారించి అధిక లాభాలు పొందాలని సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ప్రత్యేక ప్రార్థన దినాన్ని విజయవంతం చేయాలి

తిరుమలగిరి(సాగర్) : ఈ నెల 5న హైదరాబాద్‌లోని పరేడ్‌గ్రౌండ్స్‌లో నిర్వహించే ప్రత్యేక ప్రార్థన దినం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జీబీబీయం కోర్డినేటర్, పాస్టర్ మోతిలాల్ అన్నారు. మండలంలోని యల్లాపురం తండాలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో పాస్టర్స్ లోసిప్ సక్రట్స్, ఆశోక్‌నాయక్, డేవిడ్‌రాజు, చందునాయక్, అజరయ్యనాయక్, జాన్‌మార్క్, చంద్రపాల్ తదితరులు పాల్గొన్నారు.

'కస్తూర్బా'లో నాణ్యమైన భోజనం : ఎంపీపీ


పాఠశాలలో నూతన మెనూను ప్రారంభిస్తున్న ఎంపీపీ నాగమణి

హాలియా, నమస్తే తెలంగాణ : కస్తూర్బా పాఠశాలల్లో రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన భోజనాన్ని అందిస్తుందని అనుముల ఎంపీపీ అల్లి నాగమణిపెద్దిరాజు అన్నారు. సోమవారం హాలియాలోని కేజీబీవీ బాలికల పాఠశాలలో నూతన మెనూను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్షేమ వసతిగృహాల్లో ప్రభుత్వం సన్నబియ్యంతో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తుందన్నారు. హాస్టల్ విద్యార్థులకు అన్ని వసతులను కల్పిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓ తరి రాము, ప్రధానోపాధ్యాయుడు హైమావతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వెంకమ్మ కుటుంబసభ్యులకు నోముల పరామర్శ


వెంకమ్మ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న నోముల

తిరుమలగిరి(సాగర్) : టీఆర్‌ఎస్ మండల ప్రధానకార్యదర్శి నాగెండ్ల వెంకట్‌రెడ్డి మాతృమూర్తి నాగెండ్ల వెంకమ్మ(65) సోమవారం గుండెపోటుతో మృతి చెందారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి నోముల నర్సింహయ్య వెంకమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట ఆప్కాబ్ మాజీ చైర్మన్ యడవల్లి విజయ్‌ందర్‌రెడ్డి, టీఆర్‌ఎస్ జిల్లా నాయకులు ఎంసీ.కోటిరెడ్డి, కేవీ.రామారావు, హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్కలూరి శ్రీనివాస్‌రెడ్డి, మండల కన్వీనర్ శాగం రాఘవరెడ్డి, నర్సింగ్ వెంకటేశం, పసుపులేటి కృష్ణ, జాజుల రాములుగౌడ్, వద్దిరెడ్డి వెంకట్‌రెడ్డి, వర్కాల వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


శిథిలావస్థలో ఉన్న తుమ్మడం సహకార సంఘం భవనం

నిరుపయోగంగా సహకార భవనాలు

- శిథిలావస్థకు చేరిన వైనం
- వినియోగంలోకి తీసుకురావాలని ప్రజల వేడుకోలు

నిడమనూరు : మండలంలోని తుమ్మడం, రేగులగడ్డలో వ్యవసాయ సహకార సంఘం భవనాలు నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. వ్యవసాయ రుణాలు అందించి రైతులకు సేవలందించే ఉద్దేశ్యంతో దశాబ్దాల క్రితం నిర్మించిన భవనాలు శిథిలావస్థలో కొట్టుమిట్టాడుతున్నాయి. తుమ్మడం సహకార సంఘ భవనం శిథిలావస్థకు చేరి విషపురుగులు సంచరిస్తున్నాయి. రేగులగడ్డలోని సంఘం భవనం నిరుపయోగంగా మారి రూపురేఖలు కోల్పోయింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి భవనాలను ఇతర అవసరాలకు వినియోగించేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.


రేగులగడ్డలోని సహకార సంఘం భవనం

టైలరింగ్ ఓనర్స్ అసోసియేషన్ నూతన కమిటీ


అధ్యక్షుడు రమణయ్య

హాలియా, నమస్తే తెలంగాణ : టైలరింగ్ ఓనర్స్ అసోసియేన్ హాలియా కమిటీని సోమవారం జిల్లా దర్జీల సంఘం సలహాదారు ఆదిమళ్ల ఆంజనేయులు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గడ్డం రమణయ్య, ఉపాధ్యక్షుడిగా మునగాల బ్రహ్మచారి, ప్రధాన కార్యదర్శిగా సపావత్ చైతన్యనాయక్, కోశాధికారిగా అయిటిపాముల రాము, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఆయిటిపాముల శ్రీను, గౌరవ సలహాదారుడిగా కొంగరి రవి, అయిటిపాముల హరిబాబు, కార్యవర్గ సభ్యులుగా గడ్డం కృష్ణయ్య, రాపోలు మంగయ్య, పున్న శివ, సీహెచ్.వెంకటేశ్వర్లు, భవానీశంకర్ ఎన్నికయ్యారు. సమావేశంలో గోపిశెట్టి సైదులు, గడ్డం శ్రీను, శ్రీనివాసచారి, యాదగిరి, శ్రీను పాల్గొన్నారు.

3 నుంచి నిరుద్యోగ యువతకు శిక్షణ



మాట్లాడుతున్న విజయభాస్కర్‌రెడ్డి

కనగల్ : స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో మండలంలోని రేగట్టే గ్రామంలో ఈ నెల 3వ తేదీ నుంచి నిరుద్యోగ యువతకు శిక్షణ ఇవ్వనున్నట్లు సంస్థ డైరెక్టర్ విజయ్‌భాస్కర్ రెడ్డి తెలిపారు. సోమవారం గ్రామంలో గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ యువకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ యువకులకు 10 రోజుల పాటు డైరీ ఫాం, వర్మికంపోస్ట్ తయారీ విధానంపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షణ పొందిన వారికి సర్టిఫికేట్లు ఇవ్వడంతో పాటు రుణాలు మంజూరు చేసేందుకు కృషిచేస్తామన్నారు. ఈ అవకాశన్ని గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ జనార్ధన్, ఎర్రొల్ల సురేష్, రైతు సమతి గ్రామ కన్వీనర్ దోమ్మెటి అంజయ్య, జిల్లా నాగరాజు, బొడ్డు ఖాసీం, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర సంబురాలు

హాలియా, నమస్తే తెలంగాణ : నియోజకవర్గ వ్యాప్తంగా సోమవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా మండలాల్లోనూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ కేక్ కట్ చేసి, ప్రతి ఇంటిముందు మహిళలు రంగురంగుల రంగవల్లులు వేశారు. హాలియా ఎస్ఐ సతీష్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

త్రిపురారం : నూతన సంవత్సర వేడుకలను సోమవారం మండలంలోని ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో మార్కెట్‌కమిటీ వైస్‌చైర్మన్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి, అనుముల భగవాన్‌రెడ్డి, మేడారపు మట్టయ్య, కసిరెడ్డి నరేష్, పులిజాల విష్ణుకుమార్, అక్కి సురేష్, బచ్చలకూరి వెంకన్న, నగిరి మల్లయ్య, వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.


త్రిపురారం : కేక్ కట్‌చేస్తున్న మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

హ్యాపీ.. హ్యాపీ.. న్యూ ఇయర్

- సంబురాలు చేసుకున్న యువత
- కేక్‌కటింగ్‌లు, స్వీట్ల పంపిణీ
- కిటకిటలాడిన ఆలయాలు



మాల్ : పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్యే రవీందర్‌కుమార్, నాయకులు



దేవరకొండ : పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఆర్డీఓ లింగ్యానాయక్



కొండమల్లేపల్లి : పూజల్లో పాల్గొన్న భక్తులు

దేవరకొండ, నమస్తేతెలంగాణ: నూతన సంవత్సర వేడుకలను సోమవారం దేవరకొండ పట్టణ ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి, డ్యాన్స్‌లు చేస్తూ యువత ఊర్రూతలు ఊగింది. కొత్త సంవత్సరంలో ఆలయాలను ప్రజలు దర్శించుకున్నారు. దీంతో పట్టణంలోని పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఇళ్ల ముంగిట రంగవల్లులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఆర్డీఓ...

నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా కలెక్టర్ గౌరవ్ ఉప్పల్‌కు దేవరకొండ ఆర్డీఓ గుగులోతు లింగ్యానాయక్ శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో పుష్పగుచ్ఛం అందజేశారు. ఆయన వెంట డివిజన్ పరిధిలోని తహసీల్దార్లు ఉన్నారు.

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలో నూతన సంవత్సర వేడుకలను ప్రజలు సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. స్థానిక చౌరస్థాలోని శ్రీ సీతారామ సమేత శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి ఆలయం, హైదరాబాద్ రోడ్డులో గల మల్లెలగట్టు శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీ అష్టలక్ష్మి సహిత శ్రీ చక్రశ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయాల్లో భక్తులు అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు కుంభం పుల్లారెడ్డి, నాయిని జైపాల్‌రెడ్డి, కామిశెట్టి పాండరయ్య, ఆలయ పూజారులు గణపతిశర్మ, సదాశివ శర్మ, జయప్రకాష్ శర్మ, భాస్కర శర్మ, శ్రీరాములు, కృష్ణమాచార్యులు, వికాస తరంగిణి సభ్యులు పాల్గొన్నారు.

డిండి : మండల ప్రజలు నూతన సంవత్సర వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. నూతన సంవత్సరంలో శుభం కలుగాలని కోరుతూ స్థానిక ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆలయాల్లో భక్తుల సందడి నెలకొంది.

చందంపేట : నూతన సంవత్సర వేడుకలను మండల కేంద్రంలో ఆదివారం రాత్రి ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అదే విధంగా మండల కేంద్రంలో మినీ గురుకుల, కస్తూర్బాపాఠశాలల్లో విద్యార్థినులు కేక్ కట్ చేశారు. మండలంలోని చందంపేట, ముడుదండ్ల, తెల్దేవర్‌పల్లి, రేకులగడ్డ, చిత్రియాల గ్రామాల్లో జరిగిన వేడుకల్లో మాజీ ఎంపీపీ ముత్యాల సర్వయ్య, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ గౌడ్, ఎంపీటీసీ మహాలక్ష్మయ్య, మల్లారెడ్డి, మల్లేష్ యాదవ్, భరత్ కుమార్, మున్నయ్య యాదవ్, బాల్యానాయక్, శంకర్‌నాయక్, మకట్ లాల్, లక్పతి, విఠల్ రెడ్డి పాల్గొన్నారు.

ఎంపీ గుత్తాకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు

మాల్ : నూతన సంవత్సరం పురస్కరించుకొని సోమవారం హైదరాబాద్‌లోని ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి ఇంటో ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్‌తో పాటు మాల్‌కు చెందిన టీఆర్ఎస్ నాయకులు కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మిఠాయి పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు బాదెపల్లి పులిరాజుగౌడ్, బాదెపల్లి నిరంజన్‌గౌడ్, కాసగోని వెంకటయ్య, యాదయ్య ఉన్నారు.

పెద్దఅడిశర్లపల్లి : 2017కు వీడ్కోలు పలుకుతూ 2018 నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ వేడుకలను ఆదివారం రాత్రి ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. పలు గ్రామాల్లో ప్రజలు కేక్‌కట్ చేసి ఒకరికొకరూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండాగుడిపల్లి ఎస్ఐ శ్రీనువాస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. మండలంలోని రాంపురం హరహరమల్లన్న , అజ్మాపురం పుష్కర ఘాట్ వద్ద భక్తులు పెద్ద సంఖ్యలో పూజలు నిర్వహించారు.



చందంపేట : సంబురాల్లో పాల్గొన్న నాయకులు



దేవరకొండ : మల్లికార్జునస్వామి ఆలయం క్యూలైన్‌లో భక్తులు



ఆర్చి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న వైస్ఎంపీపీ వేణుధర్‌రెడ్డి

ఒలీవ చర్చి అభివృద్ధికి కృషి : వేణుధర్‌రెడ్డి

దేవరకొండ, నమస్తేతెలంగాణ: ఒలీవ చర్చి అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని వైస్ ఎంపీపీ డాక్టర్ దూదిపాల వేణుధర్‌రెడ్డి అన్నారు. సోమవారం నూతనంగా నిర్మించనున్న ఆర్చి పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. అనంతరం చర్చిలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో ఒలీవా చర్చి చైర్మన్ చిత్రం యేసోబు, పాస్టర్ సురేష్, ఏఎస్ఐ ప్రకాశ్, ఎం.క్రాంతి, అనిల్‌కుమార్, ఎం.వెంకటయ్య, పి.అబ్రహాం, బి.తిరుమలేష్ ఉన్నారు.

ప్రారంభమైన అయ్యప్పస్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవాలు



హోమంలో పాల్గొన్న భక్తులు

డిండి : మండల కేంద్రంలోని అయ్యప్పస్వామి ఆలయం ప్రథమ వార్షికోత్సవం సోమవారం ప్రారంభమైంది. మొదటిరోజు ధ్వజారోహణ, అఖండ దీపారాధన, సకల దేవతల హోమం, పూర్ణాహుతి హారతి, మంత్ర పుష్పం, గణపతి సుబ్రహ్మణ్యస్వామి అష్టోత్తర శతనామార్చన, అన్నదానం, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. మంగళవారం గణపతి సుబ్రహ్మణ్యస్వామి అయ్యప్పస్వామి రుద్రాభిషేకం, దూప,దీప, నైవేధ్య హారతి మంత్రపుష్పం, లక్ష కుంకుమార్చన, సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాటాలు, భజనలు, మహాపడి పూజ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో గురుస్వాములు విష్ణు, శ్రీపతి రావు, మల్లేష్, కన్నె, గంట గురుస్వాములు కృష్ణ, కేశవులు, కొత్రమధు, రమేష్, శ్రీనివాసాచారి, సలయ్య, రాంబాబు, దుర్గాప్రసాద్, వెంకటయ్య, రామస్వామి, ప్రభాకర్, జైపాల్, శేఖర్ పాల్గొన్నారు.

బధిర విద్యార్థులకు పండ్లు పంపిణీ



పండ్లు పంపిణీ చేస్తున్న ఎస్ఎస్‌వై సభ్యులు

కొండమల్లేపల్లి : మండల పరిధిలోని కొల్‌ముంతల్‌పహాడ్ గ్రామ పంచాయతీ పరిధిలోని జోగ్యా తండా సమీపంలో గల సోలీడార్ తెలంగాణ బధిరుల పాఠశాలలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు సోమవారం సిద్ధి సమాధియోగ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో దేవరకొండ ఎస్ఎస్‌వై గురూజీ కుకుడాల వెంకటేశ్వర్లు, సభ్యులు వేరుకొండ రాము, అల్లుగవెల్లి నాగార్జున్‌రెడ్డి, శివ, రమేష్, ప్రసాద్,పాఠశాల నిర్వాహకులు అంజిరెడ్డి, సురేష్, చంద్రయ్య, దంజిలాల్ ఉన్నారు.

ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ



పూజలో పాల్గొన్న అయ్యప్ప మాలధారులు

మాల్: చింతపల్లి మండల పరిధిలోని గొడకొండ్ల రిజర్వాయర్ ఎదురుగా గల శ్రీ శబరికొండ మణికంఠ అయ్యప్ప స్వామి ఆలయంలో సోమవారం మాలధారులు ఘనంగా పడిపూజ ప్రజ్వలన నిర్వహించారు. 41దీక్ష చేసిన పది మంది మలధారులకు గురుస్వాములు మల్లోజు జగత్యచారి, మట్టా యాదయ్య ఆధ్వర్యంలో ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మాలధారులు శబరికి బయల్దేరి వెళ్లారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మానాల శ్రీను, బాస లక్ష్మణ్, నర్సింహ, శేఖర్, అయ్యప్ప మాలధారులు ఉన్నారు.

రేపటి నుంచి 'సంతోషిమాత' వార్షికోత్సవాలు

మాల్: ఈ నెల 3 నుంచి నిర్వహించనున్న చింతపల్లి మండల పరిధిలోని మాల్‌లోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో గల శ్రీసంతోషిమాత పంచమా వార్షికోత్సవాలను జయప్రదం చేయాలని ఆలయ కమిటీ చైర్మన్ వూరె లక్ష్మణ్ ఒక ప్రకటనలో తెలిపారు. నిర్వహకులు బ్రహ్మ శ్రీ క్రొవ్విడి సాయికిశోర శాస్త్రి, బ్రహ్మ శ్రీ దేశ్‌పాండేలచే అమ్మవారికి అష్టకల శసహిత విశేష సుంధద్రవపూరిత చందనాభిషేకం, 51లీటర్ల ఆవు పాలతో అభిషేకం, పుష్పాలంకరణ దర్శణం, సహస్ర పుష్పార్చన, అమ్మవారి మూల యంత్ర, 108కలువ పూలతో హోమం, 201 మంది మహిళలచే సామూహిక కుంకుమార్చన, అమ్మవారికి సహస్ర గాజులు ఆర్చన కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.



దుస్తులు పంపిణీ చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

సమాజ సేవలో ముందుండాలి : ధనుంజయ

చింతపల్లి : సమాజ సేవలో యువకులు, సామాజిక సంస్కర్తలు, యువజన సంఘాలు ముందుండాలని చింతపల్లి సాయి బాబా ఆలయ కమిటీ అధ్యక్షుడు మంచికంటి ధనుంజయ అన్నారు. సోమవారం డ్వాబ్‌చే నిర్వహిస్తున్న నల్లగొండలోని అంధుల పాఠశాలకు చెందిన విద్యార్థులకు సాయిబాబా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ చేశారు. 6 నుంచి 16 ఏళ్ల మధ్య గల అంధవిద్యార్థులు ఎవరైనా ఉంటే నల్లగొండలోని అంధ పాఠశాలలో చేర్పిస్తే ఉచితంగా అన్ని రకాల ఉచిత వసతులు ఏర్పాటు చేస్తున్నట్లు సంస్థ నిర్వహకులు తెలిపారు. వివరాలకు 9849643534 ఫోన్ చేసి సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో డ్వాబ్ ప్రధాన కార్యదర్శి పానుగోటి చొక్కారావు, సంస్థ నిర్వహకులు పరమేష్, రంగారావు, పోలిశెట్టి చంద్రశేఖర్, మోహన్ రావు, ఆలయ కమిటీ సభ్యులు, కొమిరిశెట్టి వెంకటయ్య, ఊరె కృష్ణయ్య, పుల్లారెడ్డి, శ్రీనివాస్ ఉన్నారు.

నేడు మాల్ బస్టాండ్‌లో బస్‌పాస్ మేళా

మాల్ : చింతపల్లి మండల పరిధిలోని మాల్‌బస్టాండ్‌లో వికలాంగులకు నేడు ఉచిత బస్‌పాస్ మేళా నిర్వహించనున్నట్లు దేవరకొండ ఆర్టీసీ డిపో మేనేజర్ రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు. వికలాంగులు ఉచిత బస్‌పాస్‌లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సదరం క్యాంప్ సర్టిఫికెట్ జిరాక్స్‌తో పాటు ఆధార్‌కార్డుజిరాక్స్, రెండు పాస్ ఫొటోలతో ఉదయం 9గంటల వరకు రావాలని తెలిపారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

• ఆలయాల్లో ప్రత్యేకపూజలు

మిర్యాలగూడ అర్బన్ : పట్టణంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో అన్నభీమోజు నాగార్జునచారి జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉద్యమకారులతో కలిసి కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెల్పుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, టీఆర్ఎస్ జిల్లా నాయకులు రఫీబాబు, జావేద్, బిక్కన్, నాసీం వెంకటేశ్వర్లు, నాగేందర్, జానీ, రాంసింగ్ తదితరులు పాల్గొన్నారు. కైరళి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థులు అక్షర క్రమంలో కేక్‌ను అమర్చి నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్, అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు షేక్ అహ్మమద్ విద్యార్థులకు ఫొటోలతో రూపొందించిన క్యాలెండర్‌ను అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత తుమ్మురుకోటి సత్యనారాయణ, వరలక్ష్మి, ఖలీల్, రాజేష్, బాబా, రేష్మా, అనిత, శిరీష, బిపాషా, రహిమున్నీసా పాల్గొన్నారు. రెడ్డికాలనీలో గల పీఎంకేవీవై ఉచిత శిక్షణ కేంద్రంలో నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు. స్థానిక డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ శ్రీనివాస్ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో సీఐలు రవీందర్, సాయిఈశ్వర్ గౌడ్, ఎస్ఐలు సర్దార్‌నాయక్, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

మిర్యాలగూడ, నమస్తే తెలంగాణ : నూతన సంవత్సరం సందర్భంగా పట్టణంలో పలు ఆలయాల్లో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతన సంవత్సరం సోమవారం రోజు రావడంలో పట్టణంలోని పెద్దబజార్‌లోగల శివాలయం, పందిర్ల పల్లి చెరువు వద్ద ఉమామహేశ్వరం ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో రావడంతో ఆలయం భక్తులతో కిక్కిరిసింది. పట్టణంలోని బంగారుగడ్డ బాప్టిస్ చర్చిలో ఫాదర్ నతానియేల్ అధ్వర్యంలో ప్రార్థనలు చేశారు.


మిర్యాలగూడ : శివాలయంలో భక్తుల సందడి


మిర్యాలగూడ అర్బన్ : నాగార్జునచారికి కేక్ తినిపిస్తున్న విజయసింహారెడ్డి



కేక్ కట్ చేస్తున్న డీఎస్పీ శ్రీనివాస్


మిర్యాలగూడ అర్బన్ : కైరళి పాఠశాలలో...


మిర్యాలగూడ రూరల్ : వృద్ధులకు పండ్లు పంపిణీ చేస్తున్న నిర్మాణ స్వచ్ఛంద సంస్థ సభ్యులు


దామరచర్ల : కేక్ కట్ చేస్తున్న జడ్పీటీసీ శంకర్‌నాయక్


మిర్యాలగూడ అర్బన్ : పీఎంకేవీ ఇనిస్టిట్యూట్‌లో...

నూతన పద్ధతుల్లో అండర్‌గ్రౌండ్ పైపులైన్లు

• రైల్వేమార్గాలు, హైవేల కింద ఏర్పాటు • ఇలాంటి తరహాలోనే మిషన్ భగీరథ పనులు


అండర్ గ్రౌండ్ ద్వారా పైపులు ఏర్పాటు చేస్తున్న మిషన్

(దామరచర్ల)

ప్రభుత్వ, ప్రైవేటు రంగాల అభివృద్ధి పనుల్లో భాగంగా పైపులైన్లు, కేబుల్ల ఏర్పాటుకు నూతన పద్ధతులను ఉపయోగిస్తున్నారు. ప్రధానంగా భూమిలోపల నుంచి పైపులైన్లు, కేబుళ్ల ఏర్పాటుకు రోడ్డు, రైలు మార్గాలు అడ్డుగా ఉన్న ప్రాంతాల్లో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వీటికోసం ప్రత్యేక అనుమతులు, తదితర ఇబ్బందులు ఉన్నందున, రోడ్డుపై ఎలాంటి కందకాలు తవ్వకుండా పనులు ముగిస్తున్నారు. మిషన్ భగీరథ పనులను కూడా ఇదే తరహాలో చేపడుతున్నారు. అలాగే పలు నెట్‌వర్క్‌ల కంపెనీలు కూడా ఇదే తరహాలు పనులు ముగించుకుంటున్నారు. దామరచర్ల మండలంలో మిషన్ భగీరథ పనుల్లో భాగంగా నార్కట్‌పల్లి-అద్దంకి ప్రధానరహదారి, రైల్వేమార్గాల నుంచి ప్రత్యేక మిషన్లతో భూమి లోపలి నుంచి వైబ్రేషన్ మిషన్ ద్వారా రంధ్రాలు చేసి వాటిలో పైపులు తొడగడం జరిగింది. నెట్‌వర్కు కంపెనీలు ప్రత్యేక మిషన్ల ద్వారా రోడ్డు పక్కకు గుంతను తవ్వి దాని నుంచి వైబ్రేషన్ పైపుల ద్వారా వారికి కావల్సిన లోతులో రోడ్డు అవతలకు రంధ్రాలు ఏర్పాటు చేసి వాటి నుంచి పైపులను తొడుగుతారు. కొది సమయంలోనే ఎలాంటి రిస్కు లేకుండా పనులు పూర్తికావడం విశేషం.


దామరచర్లలో నెట్‌వర్కు కేబుళ్ల ఏర్పాటుకు చేస్తున్న రంధ్రాలు


అద్దంకి-నార్కట్‌పల్లి రహదారి కింద నుంచి ఏర్పాటు చేసిన పైపులైన్


రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

ఉచిత వైద్య శిబిరం

మిర్యాలగూడ అర్బన్ : పట్టణంలోని ఏడుకోట్లతండాలో ఇంటర్నేషల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి, సామాజికవేత్త డా. మునీర్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు అడావత్ నాగేశ్వర్‌నాయక్, గుగులోతు నాగేశ్వర్‌రావునాయక్, విజయ్‌కుమార్ రోగులను వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో దక్షిణ భారతదేశ అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ అధ్యక్షులు షేక్ గౌస్, రమేష్‌నాయక్, రషీద్ షరీఫ్, యాదగిరి, కృష్ణ, వెంకన్న, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా కొండయ్యనాయుడు

దామరచర్ల : గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా మండలంలోని ఇర్కీగూడేనికి చెందిన కొండయ్యనాయుడును ఎన్నుకున్నారు. దామరచర్లలో సోమవారం విలేకరులతో కొండయ్యనాయుడు మాట్లాడుతూ నల్లగొండలో జరిగిన సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి యజ్ఞనారాయణ ఆధ్వర్యంలో ఎన్నుకున్నట్లు తెలిపారు.


కొండయ్యనాయుడు

12. రిఫ్రిజిరేటర్లలో నిలువ ఉంచిన పండ్లు, కూరగాయలు, గుడ్లు ఎక్కువ కాలం పాడవకుండా ఉంటాయి. ఎందుకు? (ఏఎస్-2)
13. నిర్మాణక్రియ, విచ్ఛిన్నక్రియకు సరైన ఉదాహరణలివ్వండి? (ఏఎస్-1)
14. పీల్చేగాలిలో ఆమ్లజని, నత్రజని ఎంత శాతం ఉంటాయి? వదిలే గాలిలో ఆ వాయువులు తక్కువగా ఉండటానికి కారణం? (ఏఎస్-1)
15. కేంద్రకపూర్వ జీవుల్లో మైటోకాండ్రియా లేనప్పటికీ శక్తి ఉత్పత్తి అవుతుంది? ఎలా? (ఏఎస్-2)

శ్వాసాంగం	శ్వాసక్రియ విధానం	జరుపుకునే జీవి
చర్మం	చర్మీయ శ్వాసక్రియ	అమీబా, కప్ప, వానపాము, జలగ
మొప్పలు	జల శ్వాసక్రియ	కప్ప, చేప, టాడ్‌పోల్, రొయ్య, పీత
ఊపిరితిత్తులు	పుపుస శ్వాసక్రియ	కప్ప, పక్షులు, సరీసృపాలు, క్షీరదాలు
వాయునాళం	వాయునాళ శ్వాసక్రియ	కీటకాలు

పై పట్టికలో ఉన్న సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి. (ఏఎస్- 4)
ఎ) పుపుస శ్వాసక్రియ విధానంలో సహాయపడే శ్వాసాంగం ఏది?
బి) ఒకటి కన్నా ఎక్కువ శ్వాసాంగాలు కలిగిన జీవి ఏది?
సి) బొద్దింకలో శ్వాసక్రియకు సహకరించు నిర్మాణం ఏది?
డి) జలచర జీవులలో ఏ భాగాలు శ్వాసక్రియకు తోడ్పడతాయి?

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

ఏ జీవిలో ఆస్యకుహరం అదనపు శ్వాసావయవం?

పోషణ - ఆహార సరఫరా వ్యవస్థ

4 మార్కుల ప్రశ్నలు

1. ఆకులలో పిండి పదార్థం ఏర్పడుతుందని రుజువుచేసే ప్రయోగంలో వాడే రసాయనాలను తెలిపి, ప్రయోగ ఫలితాలను వివరించండి? (ఏఎస్-3)
2. కిరణజన్య సంయోగక్రియలో కాంతి, నిష్కాంతి చర్యలు జరిగే క్రమాన్ని నీకు తెలిసిన విధానంలో రాయండి? (ఏఎస్-1)
3. మానవుని జీర్ణవ్యవస్థ ఫ్లో చార్టు సహకారంతో మార్గాన్ని తెలుపుతూ ఆహారం పొందే మార్పులను ఊహించి వివరించండి? (ఏఎస్-3)
4. పట్టికలో ఇచ్చిన సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలివ్వండి? (ఏఎస్-4)


విటమిన్	లోపంతో వచ్చే వ్యాధి	లభించే పదార్థాలు
విటమిన్-సి	స్కర్వీ	పుల్లని పండ్లు, ఉసిరి, జామ, ఆకుకూరలు
విటమిన్ – బి$_{12}$	హానికర రక్తహీనం	జీర్ణవ్యవస్థలో ఉండే బ్యాక్టీరియా
విటమిన్ – డి	రికెట్స్	కాలేయం, గుడ్లు, సూర్యకాంతి
విటమిన్ – బి$_2$	గ్లాసైటిస్	పాలు, గుడ్లు, మూత్రపిండం, ఆకుకూరలు

ఎ) పుల్లని పండ్లలో అధికంగా లభించే విటమిన్ ఏది?
బి) సూర్యకాంతి ఏ విటమిన్‌కు ప్రధాన ఆధారం?
సి) సయనోకొబాలమిన్‌ను ఏవి తయారు చేస్తాయి?
డి) నాలుక పెచ్చడం, నోటి మూలలు పగలడం ఏ వ్యాధి లక్షణాలు?

5. పోషకాహారలోప వ్యాధులు చిన్నపిల్లల్లో అధికంగా ఎందుకు కలుగుతాయో వివరించి క్వాషియార్కర్, మెరాస్మస్ వ్యాధుల లక్షణాలు, నివారణ చర్యలు తెలపండి? (ఏఎస్-1)
6. పిండి పదార్థంపై లాలాజల ప్రభావాన్ని తెలిపే ప్రయోగాన్ని పెరిస్టాలిక్ చలనాన్ని వివరిస్తూ పేర్కొనండి? (ఏఎస్-3)

2 మార్కుల ప్రశ్నలు


1. స్థూలకాయత్వంతో బాధపడుతున్నాడు. ఊబకాయం ఎందుకు సంభవిస్తుంది? నివారణ చర్యలు తెలుపండి? (ఏఎస్-1)
2. నోటిలో ఆహారం సరళీకృతం కావడానికి ఉన్న అనుకూలనాలు ఏవి? (ఏఎస్-2)
3. కిరణజన్య సంయోగక్రియకు అవసరాన్ని, బాహ్య అంతర కారకాలను సమీకరణం సహకారంతో వివరించండి? (ఏఎస్-1)
4. క్లోమగ్రంథిని మిశ్రమ గ్రంథి అని నీవు ఏ విధంగా సమర్థిస్తావు?
5. **కింది పటంలోని ఎ, బి, సి లను గుర్తించండి?**



6. మొక్కల ప్రాముఖ్యత ఈ ఆవరణ వ్యవస్థలో అత్యధికంగా ఉంది. దీనిని సమర్థించడానికి మొక్కల పెంపకానికి సంబంధించి కొన్ని నినాదాలు రాయండి? (ఏఎస్-6)
7. నీకు సంబంధించిన, నీవు గమనించిన జీర్ణవ్యవస్థ, కాలేయ సంబంధ వ్యాధుల గురించి గ్యాస్ట్రో ఎంటరాలజి వైద్యున్ని ఎలాంటి ప్రశ్నలు అడుగుతావు?(ఏఎస్-2)
8. కస్కూటా మొక్కలో నీవు గుర్తించిన ప్రత్యేక లక్షణాలు, పరాన్న జీవపోషణకు ఏ విధంగా అనుకూలిస్తాయో రాయండి?(ఏఎస్-4)


1 మార్కు ప్రశ్నలు

1. కైమ్ అంటే ఏమిటి? మానవ జీర్ణవ్యవస్థలో ఇది ఎక్కడ ఏర్పడుతుంది? (ఏఎస్-1)
2. స్వయం పోషకాలు అంటే ఏమిటి? ఉదాహరణలివ్వండి. (ఏఎస్-1)
3. పరపోషకాలు అంటే ఏమిటి? ఏ మొక్కలు ఈ లక్షణాన్ని ప్రదర్శిస్తాయి? (ఏఎస్-1)
4. ఫొటోపాస్ఫారిలేషన్ ఏ క్రియలో జరుగుతుంది? (ఏఎస్-1)
5. కింది పటం చిన్నపేగులోని ఒక భాగం. దీని పేరేమిటి? (ఎఎస్-5)



పదో తరగతి ప్రత్యేకం జీవశాస్త్రం

6. కిరణజన్య సంయోగక్రియలో ఆమ్లజని వెలువడటాన్ని నిరూపించే ప్రయోగంలో హైడ్రిల్లా మొక్కలను ఉపయోగించడానికి కారణాలు ఏవి? (ఏఎస్-3)
7. జీర్ణ గ్రంథుల్లో అతిపెద్ద గ్రంథి ఏది? దాన్నుంచి ఏ ఎంజైమ్‌లు విడుదలవుతాయో రాయండి? (ఏఎస్-1)
8. కింది పటంలోని భాగాలను గుర్తించండి?



9. రోగికి తక్షణశక్తిని ఇవ్వడం గురించి వైద్యున్ని ఎలాంటి ప్రశ్నలు అడుగుతావు? (ఏఎస్-2)

శ్వాసక్రియ - శక్తి ఉత్పాదన సంస్థ

4 మార్కుల ప్రశ్నలు


1. వాయు ప్రసార మార్గం దాని ప్రాముఖ్యత	
నాసికాకుహరం	వాయువును వడపోస్తుంది, దుమ్ము, ధూళి వేరవుతాయి.
స్వరపేటిక	స్వర తంత్రులుంటాయి, మాట్లాడటం, పాటలు పాడటం చేస్తాయి.
వాయునాళం	ఊపిరితిత్తుల వరకు గాలిని తీసుకెళ్లే మార్గం
వాయుకోశ గోణులు	వాయు మార్పిడి జరుగుతుంది, చాలా చిన్న ప్రమాణాలు.

పై పట్టికలోని సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి. (ఏఎస్- 4)
ఎ) పీల్చేగాలిలో దుమ్ము, ధూళి ఎక్కడ వడపోయబడతాయి?
బి) చక్కగా పాటలు పాడటానికి, మాట్లాడటానికి సహకరించే నిర్మాణం ఏది?
సి) వాయునాళానికి మరో పేరు?
డి) ఊపిరితిత్తులకు ప్రమాణాలు అని వేనినంటారు?


2. మానవునిలో శ్వాసక్రియ జరుగడానికి ఉపజిహ్వాక, పక్కటెముకలు, డయాఫ్రమ్ ఏవిధంగా సహకరిస్తాయో ఊహించి రాయండి? (ఏఎస్-2)
3. కిరణజన్య సంయోగక్రియ, శ్వాసక్రియకు మధ్య భేదాలు రాయండి? (ఏఎస్-1)
4. శ్వాసక్రియ ప్రాముఖ్యతను వివరిస్తూ మొక్కల్లో ఉన్న శ్వాసక్రియ యంత్రాంగాన్ని వివరించండి? (ఏఎస్-1)
5. వాయుగోణుల్లో శ్వాస వాయువుల మార్పిడికి వ్యాపన పద్ధతి ఎలా సహకరిస్తుం దో పట సహాయంతో వివరించండి? వాయుగోణు లు సక్రమంగా పనిచేయడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏవి? (ఏఎస్-5)
6. కణశ్వాసక్రియ అంటే ఏమిటి? అది జరగడంలో కణంలోని ఏ భాగం ప్రముఖపాత్ర వహిస్తుంది? దానికి సంబంధించి నీకు తెలిసిన అంశాలు తెలపండి?
7. మానవుని వాయుప్రసార మార్గంలోని భాగాలు, వాటి విధులను వివరించండి? (ఏఎస్-1)

2 మార్కుల ప్రశ్నలు

1. కింది పటంలో బాణాలు సూచిస్తున్న భాగాలు గుర్తించండి? (ఏఎస్-5)




2. వాయుగోణులలో వాయువుల మార్పిడి విషయమై నీవు తెలుసుకున్న విషయాలు ఏవి? (ఏఎస్-2)
3. వాయుగత వేర్ల ఆవశ్యకతను తెలుపుతూ ఈ రకమైన వేళ్లు ఏ మొక్కలో గమనించారో తెల్పండి? (ఏఎస్-1)
4. మైటోకాండ్రియాను కణశక్త్యాగారం అని ఎందుకంటారు? మైటోకాండ్రియా నిర్మాణంలో ముడుతలుపడిన భాగం పేరు, దాని విధి తెల్పండి? (ఏఎస్1)
5. గుట్కా వాడకం, పొగాకు ఉత్పత్తుల వినియోగం ఆరోగ్యానికి ప్రమాదమని నీ బాధ్యతగా భావించి కొన్ని నినాదాలు రాయండి? (ఏఎస్-3)
6. ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులు, నివారణ చర్యల గురించి డాక్టర్‌ను ఎలాంటి ప్రశ్నలు అడుగుతావు? (ఏఎస్-2)
7. కింది పటంలో ఎ, బి స్థానంలో ఉండాల్సిన భాగాలేవి? (ఏఎస్-5)



మహమ్మద్ సలీం షరీఫ్
మండల విద్యాధికారి, నడిగూడెం.
సూర్యాపేట జిల్లా -
9948506786.



8. ఏ వాయువు సున్నపునీరు రంగును పాలవలే తెల్లగా మారుస్తుంది? ఈ పరీక్షను ఏ సందర్భంలో ఉపయోగిస్తారు? (ఏఎస్-3)
9. కిణ్వనం లేదా పులియడం అనేది ఏ రకమైన శ్వాసక్రియగా నీవు భావిస్తావు? ఏవైనా రెండు ఉదాహరణలివ్వండి? (ఏఎస్-1)
10. క్లోరోఫిల్, హిమోగ్లోబిన్ మధ్య ఉండే అణువులు ఏవి? అవి ఏ విధంగా ఉపయోగపడతాయి? (ఏఎస్-1)
11. శ్వాసక్రియ విధానంలో డయాఫ్రమ్, పక్కటెముకల పాత్రను నీవు ఏ విధంగా అభినందిస్తావు? (ఏఎస్-6)
12. ఉపజిహ్వాక విధిని నీవు అతి ప్రధానమైనదిగా ఊహిస్తే అది సమంజసమేనని ఎలా సమర్థిస్తావు? (ఏఎస్-2)
13. పక్క పటంలోని రెండు పరీక్ష నాళికలలో ఏవి నింపబడి ఉన్నాయి?



1 మార్కు ప్రశ్నలు

1. లెవోయిజర్ తన ప్రయోగం ద్వారా విడిచే గాలిలో ఏ వాయువు ఉంటుందని తెలియజేశాడు? (ఏఎస్-1)
2. ఊపిరితిత్తుల క్రియాత్మక, నిర్మాణాత్మక ప్రమాణంగా దేనిని భావిస్తావు? (ఏఎస్-1)
3. స్వరపేటికను శబ్దపేటిక అనడాన్ని సమర్థిస్తూ వ్యాఖ్య రాయండి? (ఏఎస్-1)
4. రాత్రిపూట చెట్ల కింద పడుకోవద్దని పెద్దలు అంటుంటారు దానికి గల శాస్త్రీయ కారణం ఊహించి రాయండి? (ఏఎస్-2)
5. మానవ కండరాలలో ఏ ఆమ్లం చేరడం వల్ల అది కండర నొప్పికి దారి తీస్తుంది? (ఏఎస్-1)
6. అవాయు శ్వాసక్రియ ప్రయోగంలో వేడిచేసి చల్లార్చిన గ్లూకోజ్‌ను ఎందుకు ఉపయోగిస్తారు. ఊహించి తెల్పండి? (ఏఎస్-2)
7. శ్వాసక్రియ అనేది ఒక విధమైన దహనక్రియ అని ఏ శాస్త్రవేత్త పేర్కొన్నారు? (ఏఎస్-1)
8. శీతాకాలంలో చలికోటు వేసుకున్నప్పుడు వెచ్చగా ఉంటుంది? కారణం? (ఏఎస్-1)
9. మొక్కల్లో ఉండే పత్రాల్లో ముక్కు ఉంటుందని కౌశిక్ చెప్పాడు. మరి పత్రంలో ఉండే ఆ ముక్కు ఏమై ఉండవచ్చు? దాని గురించి రాయండి? (ఏఎస్-2)
10. ఆస్యకుహరం ఏ జీవిలో అదనపు శ్వాసావయవం? ఎందుకు? (ఏఎస్-1)
11. మాంగ్రూవ్ మొక్కలు దేని ద్వారా శ్వాసిస్తాయి? ఎందుకు? (ఏఎస్-1)


జై కిసాన్

- నాటిన 6-8 నెలల నుంచే కాపు
- ఒక్కో చెట్టు 50-100 కిలోల దిగుబడి
- పంట సాగుకు ప్రభుత్వ ప్రోత్సాహం
- జిల్లాలో ఇప్పుడిప్పుడే సాగుకు అన్నదాత మొగ్గు

అనువైన సాగు ఆపిల్ బేర్..

ఆపిల్ బేర్.. ఇది సాధారణంగా చూడటానికి రేగు పండుకన్నా పెద్దగా ఆకుపచ్చ వర్ణంలో ఉండే తీపి దనం పండు. దీనిని తైవాన్ అపిల్ అని కూడా అంటారు. రైతు ఎలాంటి నెలమీదనైనా పండించడా నికి ఎంతో సులువుగా ఉంటుంది. ఆపిల్ బేర్ సాగు చేసిన 6 నుంచి 8 నెలల నుంచే దిగుబడి చేతికి వస్తుంది. ఒకొక్క చెట్టునుంచి సంవత్సరానికి 50 నుంచి 100 కిలోల వరకు దిగుబడి పొందవచ్చు. వర్షాధారంగాను, అరుతడుల ద్వారా సాగు చేసే ఈ పంట బీడు భూముల్లో సైతం అనుకూలంగా ఉంటుంది. జిల్లాలో ఇప్పుడిప్పుడే సాగుకు రైతులు మొగ్గు చూపుతుండగా ఇప్పటి వరకు 10 హెక్టార్లలో సాగు చేశారు. పంట వేసే సమయంలో ఒక హెక్టారుకు రూ.8,400 చొప్పన ప్రభుత్వం రాయితీ ఇస్తుంది.

– సూర్యాపేట, నమస్తే తెలంగాణ


జిల్లాలోని మోతె మండలంలో చెట్లుకు కాసిన ఆపిల్ బేర్‌లను చూపిస్తున్న రైతు(ఫైల్)

ఉత్తర భారతదేశంలో ఎక్కువ విస్తీర్ణంలో సాగుచేసే ఆపిల్ బేర్ ఇటీవల కాలంలోనే మన రాష్ట్రంలో సాగు చేస్తున్నారు. ఎలాంటి భూమిలోనైనా సాగు చేసే ఈ పంట సముద్ర మట్టం నుంచి 1000 మీటర్ల ఎత్తు వరకు గల భూముల్లో పెరుగు తుంది. అంటే తీవ్రమైన చలిని కానీ అధిక ఉష్ణోగ్రతను కానీ తట్టుకునే శక్తి ఆపిల్ బేర్ చెట్లకు ఉంటుంది. వాతావరణంలో తేమ ఎక్కువైనా కొద్ది దీని పెరుగుదలకు ఆటంకం కలుగు తుంది. గాలిలో తేమ తక్కువ గల ప్రాంతాలు సాగకు ఎంతో అనుకూలంగా ఉంటాయి. మెట్ట పరిస్థితులను సైతం తట్టుకునే శక్తి ఈ పంటకు ఉంటుంది.


ఆపిల్ బేర్ తోట

జనవరి, ఫిబ్రవరి నెలలు అనువైన నాటే సమయం

అపిల్ బేర్ సాగుకు జనవరి, ఫ్రిబ్రవరి నెలలు ఎంతో అను వైన సమయం. ముందుగా సాగుచేయాలనుకున్న భూమిని దున్నాలి. 60x60x60 సెంటీమీటర్ల గుంతలను తవ్వుకోవాలి. ఆ తవ్విన గుంతల్లో మగ్గిన పశువుల ఎరువును, 1 కిలో సింగిల్ సూపర్ పాస్ఫేట్, చెదల నుంచి రక్షణగా 50 గ్రాముల హెప్టో క్లోర్ మందుని పైమెత్తటి మట్టితో కలిపి గోతులను పూడ్చాలి. ఆతరువాత మొగ్గంట్లను గుంతల మధ్యలో అంటు భాగం భూమిపైకి ఉండేలా నాటుకోవాలి. వర్షాధారంగా పండించే తోటల్లో మొక్కకు మొక్కకు మధ్య 6 మీటర్లు వరుసల మధ్య దూరం 6 మీటర్లు ఉండేలా చూసుకోవాలి. నీటి వసతి ఉన్న తోటల్లో మొక్కకు మొక్కకు మధ్య 8 మీటర్ల వరుసల దూరం 8మీ. ఉండేలా చూసుకోవాలి.

నీటి యాజమాన్య పద్ధతి

అపిల్ బేర్ సాగు చేయడంలో నీటి యాజ మాన్య పద్ధతి చాలా కీలకం. వర్షాధారంగా సాగు చేసేటప్పుడు కుండ పద్ధతిలో నీరు పెట్టాలి. 20 లీటర్ల నీరు పట్టే కుండలు లేదా కడవలను డ్రిప్ సర్కిల్లో భూమిలో పాతి పెట్టాలి. కుండలను ప్రతి చెట్టుకు అమర్చాలి. కుండకు కింద బాగాన చిన్న రధ్రం చేసి ఆ రంధ్రంలో గుడ్డ ఒత్తిని అమర్చి కుండ నిండా నీరు పోయాలి. నీరు ఆవిరి కాకుండా పైన మూత పెట్టాలి. ఇలా చేయడం వలన తక్కువ నీటితో తక్కువ ఖర్చుతో ఎక్కువ చెట్లను బతికించవచ్చు. నీటి వసతి ఉన్నప్పుడు డ్రిప్ విధానంలో నీటిని పారించడం ద్వారా 50-60 శాతం నీరు ఆదా అవుతుంది. అంతే కాకుండా 20-30 శాతం ఎరువులు ఆదా అవుతాయి, పూత దశలో ఉన్నప్పుడు నీరు ఎక్కువగా పెట్టరాదు. అలా పెట్టడం వల్ల పూత రాలుతుంది. కాయలు పెరిగే దశలో నీటి వసతి కల్పించాలి. వేరుశనగ పొట్టు లేదా ప్లాస్టిక్‌తో కూడా మల్చింగ్ చేయవచ్చు. దీని వల్ల మొక్క భూమిలో ఉండే తేమను అవిరి కాకుండా నివారించ వచ్చు.

చెట్టు పెరిగే దశలో కత్తిరింపులు

వేరుమూలంపై వచ్చే చిగుళ్లను ఎప్పటికప్పుడు కత్తిరించాలి. కాండం నిటారుగా పెరిగేందుకు నాలుగు వైపులా కర్రపాతి ఊత మిచ్చి.. 1 మీటరు పెరిగిన తరువాత 4-5 కొమ్మలు నాలుగు వైపులా పెరిగేలా చూడాలి. పెరిగిన చెట్లను ప్రతి సంవత్సరం తప్పక ఏప్రిల్ మాసంలో కత్తిరింపులు చేయాలి. ప్రతి కొమ్మ 15-20 కణుపుల నుంచి కత్తిరించాలి. కత్తిరింపులకు ముందు 10 గ్రాముల పొటాషియం నైట్రేట్ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. ఇలా చేయడం ద్వారా మొగ్గంట్లు త్వరగా చిగురి స్తాయి. కత్తిరింపు అయిన తర్వాత కాఫర్ ఆక్సిక్లోరైడ్ 3 గ్రాములు లీటరు నీటిలో కలిపి కత్తిరించిన కొమ్మల చివర్లపై పిచి కారీ చేయాలి.

నీటిలో కరిగే ఎరువులను వాడాలి

ఫర్టిగేషన్ విధానంలో నీటిలో కరిగే ఎరువులను వాడాలి. ఇచ్చే ఎరువును పంటకాలంలో విభజించుకొని వారానికి లేదా 10 రోజులకోసారి అవసరాన్ని బట్టి నీటి ద్వారా ఇవ్వాలి. దీని కొరకు మొదటగా ఒక గంట డ్రిప్ ద్వారా నీటిని పారించి తరు వాత ఎరువులను డ్రిప్ ద్వారా పంపించాలి. తర్వాత మళ్లీ ఒక అరగంట నీటిని డ్రిప్ ద్వారా పంపించాలి. ఇలా ఫెర్టిగేషన్ ద్వారా ఎరువుల ద్వారా ఎరువుల ఆదా అవడమే కాకుండా మంచి నాణ్యమైన పండ్లు అధిక దిగుబడులు పొందవచ్చు.

అధిక లాభాలు

అపిల్ బేర్ సాగు చేసిన తరువాత 6-8 నెలల్లో కాపు వస్తుంది. సరైన యాజమాన్య పద్ధతి పాటిస్తే సంవత్సరానికి రెండుసార్లు పంటను పొందవచ్చు. మొదటి సంవత్సరంలో చెట్టుకు సరాసరి 20-25 కిలోల దిగుబడి వస్తుంది. ఆతరువాత సంవత్సరం నుంచి చెట్టుకు 50-100 కిలోల వరకు దిగుబడి వస్తుంది. ఈ చెట్టుకు ముళ్లు ఉండవు. కోతలకు అనువుగా ఉంటుంది. ఇది స్వతహాగా వ్యాధినిరోధక శక్తిని కలిగి ఉంటుంది. ఈ చెట్లు 40 సంవత్సరాల వరకు దిగుబడి ఇస్తుంది. సంప్రదాయ రేగు కంటే ఎక్కువ ధర వస్తుంది. ఒక ఆపిల్ బేర్ పండు 50 -200 గ్రాముల బరువు ఉంటుంది. ఎక్కువ రోజులు నిల్వ ఉండే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. జూన్-జులైలో పూతకు వచ్చి నవంబర్-డిసెంబర్ నెలల్లో కోతకు వస్తాయి.

ఆపిల్ బేర్ సాగుకు ప్రభుత్వం రాయితీలిస్తుంది..



అపిల్ బేర్ సాగు రైతులకు నేస్తమైన సాగు. జిల్లాలో ఇప్పటి వరకు 10 హెక్టార్లలో మాత్రమే సాగయింది. మంచి ఫలితాలు వస్తున్నాయి. దీని సాగును ప్రోత్సహించడానికి ప్రభుత్వం రాయితీ ఇస్తుంది. ఒక హెక్టారుకు రూ.8400 ఇస్తుంది. డ్రిప్ ఇతర సౌకర్యాలు సైతం ప్రభుత్వ రాయితీతో పొందవచ్చు. ఒక చెట్టు సంవత్సరానికి 100 కిలోల వరకు దిగుబడిని ఇస్తుంది. సీజనల్ వారీగా వచ్చే ఈ పండుకు మార్కెట్‌లో మంచి ధర ఉంటుంది.

– శ్రీధర్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి, సూర్యాపేట

రైతులకు ఎంతో లాభదాయం



నేను 5 ఎకరాల్లో ఆపిల్ బేర్ సాగు చేశారు. మరో 10-15 రోజుల్లో తొలి పంట చేతికి వస్తుంది. ఇప్పుడే ఒక చెట్టుకు 25 కేజీల వరకు కాయలు కాసాయి. ఈ పంట రైతులకు ఎంతో లాభదాయకంగా ఉంది. నీటి యాజమాన్య పద్ధతులు పాటిస్తూ చెట్టుకు పురుగులు పడకుండా చూసుకుంటే చాలు. తక్కువ ఖర్చుతో ఈ పంటను సాగు చేయవచ్చు. రెండో కాత నుంచి ఒక చెట్టుకు 50 కేజీలకు పైగా ఆపిల్‌బేర్ వస్తుంది.

– కందుల నరేంద్రనాథ్, ఆపిల్ బేర్ సాగు చేసిన రైతు

గాలికుంటు వ్యాధి ప్రమాదకరం

- వ్యాధి సోకిన పశువులు మృత్యువాత పడే అవకాశం
- ముందస్తు జాగ్రత్తలే ఉత్తమం
- అప్రమత్తంగా ఉండాలంటున్న సూచిస్తున్న అధికారులు

నేరేడుచర్ల : పశువులకు సోకే ప్రధాన వ్యాధుల్లో గాలికుంటు వాధి ఒకటి. సకాలంలో వ్యాధి లక్షణాలను గురించి నివారణ చర్యలు చేపట్టకపోతే పశువులు, వాటి పాలు తాగిన దూడలు మృత్యువాత పడే ప్రమాదముంది. ఈ వ్యాధి సోకితే పశువులు నీరసించిపోతాయి. పశుపోషకులు ఈ విషయాన్ని గుర్తుంచు కొని ముందు జాగ్రత్తలు తీసుకోవాలని పశువైద్యాధికారులు సూచిస్తున్నారు. పశువులు గాలికుంటు వ్యాధి బారిన పడ కుండా ఉండడం కోసం రాష్ట్ర ప్రభుత్వం జనవరి 13వరకు గ్రామాల్లో గాలికుంటు వ్యాధి నివా రణ టీకాల కార్యక్రమాన్ని చేపట్టింది. దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలి.

వ్యాధి వ్యాప్తి ఇలా..

గాలికుంటు వ్యాధి పికోర్నా విరిడే వైరస్ ద్వారా వస్తుంది. పశువులు కలు షిత నీరు, ఆహారం తీసుకోవటం వల్ల వాధి వ్యాప్తి చెందుతుంది. అలాంటి ఆహారం, నీరు తీసుకోకుండా పశు పోషకులు చర్యలు తీసుకోవాలి.


పశువు నాలుకపై ఏర్పడిన పుండ్లు

వాధి లక్షణాలు

వ్యాధి సోకిన పశువులకు జ్వరం అధి కంగా ఉంటుంది. శరీర ఉష్ణోగ్రత 104 డిగ్రీల ఫారిస్ హీట్ నుంచి 106 డిగ్రీల వరకూ కనిపిస్తున్నది. నోటిలో, నాలుక పైనా, పెదవులపైనా, చిగుళ్లలోనూ, కాలి గిట్టల మధ్యలో బొబ్బలు వస్తాయి. ఈ బొబ్బలు 24 గంటల తరువాత పగిలి పుండ్లుగా మారతాయి. ఈ వ్యాధి సోకిన జీవాలు నోటిలో ఉన్న పుండ్ల నొప్పి కార ణంగా మేత తినలేవు. దీంతో పశువులు నీర సించిపోతాయి. నోటి ద్వారా లాలాజలం కారుతుంటుంది. కాలి గిట్టల్లో ఉన్న పుండ్ల వల్ల సరిగా నడవలేకపోతాయి. వ్యాధి సోకిన తరువాత పాల దిగుబడులు తగ్గుతాయి. లేత వయస్సు గల పశువులకు వ్యాప్తి చెందితే మరణాల సంఖ్య ఎక్కువగా ఉంటుంది. కొన్ని పశువుల్లో బొబ్బలు పొదుగుపైన ఏర్ప డితే పొదుగు వాపు నకు గురవుతుంది. వ్యాధి కారణంగా పశువుల్లో నీరసం, రక్త హీనత కనిపి స్తాయి. ఎద్దులైతే నీరసించి పని చేయ లేక తూలుతూ పడి పోతాయి.


పశువుల కాలి గిట్టల్లో పుండ్లు

చికిత్స ఇలా..

నోటిలోనూ, కాలి గిట్టల మధ్యలోనూ ఏర్ప డిన పుండ్లను పొటాషియం పర్మాంగనేట్ ద్రావ కంతో శుభ్రంగా కడగాలి. తరువాత బోరోగ్లిసరిన్ పేస్టును పుండ్లపై రాయాలి. పెన్సిలిన్ వంటి యాంటిబయోటిక్ మందులను పశువులకు అందించాలి. హోమియోలోనూ ఈ వ్యాధి నివా రణకు మందులు అందుబాటులో ఉన్నాయి. నెర్కసాల్ మందు 200 పొటెన్సీ, కేంతారిఫ్ 200 పొటెన్సీ మందులను ఒక్కోకటిగా 100 పిల్స్ తీసుకుని ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం వేళల్లో పది పది చొప్పన పశువుకి అందించాలి.

నివారణ చర్యలే ముఖ్యం



వ్యాధి సోకిన తరువాత జాగ్రత్తలు తీసుకునే దాని కంటే ముందుగానే నివా రణ చర్యలు తీసుకోవడం ముఖ్యం. నాలుగు నెలల వయస్సు నిండిన పశు వులు, జీవాలకు గాలికుంటు వ్యాధి టీకాలను వేయించాలి. గేదెలు, ఆవులకు 2 మిల్లీలీటర్ల చొప్పన టీకా ఇవ్వాలి. ప్రతి ఆరు నెలలకు ఓ పర్యాయం క్రమం తప్పకుండా టీకాను వేయిస్తే పశువుకి గాలికుంటు వ్యాధి సోకకుండా ఉంటుంది. వాధి సోకిన గేదె పాలను దూడలకు తాగించకూడదు. అప్పుడే లేగ దూడలను సంరక్షించుకోవటం సాధ్యమవుతుంది. అధికారుల సలహాలు సూచ నలు పాటించినప్పుడే పశువుల పెంపకం లాభదాయకుంగా ఉంటుంది.

– రవినాయక్, పశువైద్యాధికారి, నేరేడుచర్ల






సీఎం కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న డిప్యూటీ సీఎంలు మహమూద్ అలీ, కడియం శ్రీహరి, డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి, మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

సీఎంకు శుభాకాంక్షల వెల్లువ

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ప్రగతి భవన్‌లో సోమవారం పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావును కలిశారు. పూల బొకేలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.




మంత్రులు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి ..



సీఎంను కలిసిన హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి, ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డి, ఖనిజ వనరుల అభివృద్ధి సంస్థ చైర్మన్ శేరి సుభాష్‌రెడ్డి, మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి తదితరులు



మంత్రి లక్ష్మారెడ్డి



ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి



చీఫ్ సెక్రెటరీ ఎస్పీ సింగ్



ప్రగతి భవన్‌లో అభివాదం చేస్తున్న సీఎం కేసీఆర్

Mean deviation of 6,7,10,12,13,4,12,16 ?



For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

SENIOR INTER

MEASURES OF DISPERSION

Range, mean deviation, variance and standard deviation are some measures of dispersion for ungrouped and grouped data.

Mean of ungrouped data $(\bar{x}) = \frac{\text{sum of the observations}}{\text{number of observations}}$

Mean of grouped (Discrete) data

$(\bar{x}) = \frac{\Sigma f_i x_i}{N}$ where $N = \Sigma f_i$

Mean of grouped (Continuous) data

$(\bar{x}) = \frac{\Sigma f_i x_i}{N}$ **where**

$N = \Sigma f_i x_i$ = Midpoints class intervals

Median of the ungrouped data(M)

$=(\frac{n+1}{2})$th item, for n is odd

Average of $\frac{n}{2}, \frac{n+1}{2}$th items for n is even

Median for grouped data (M)

$= l + (\frac{n}{2} - m)\frac{c}{f}$ Median class = class of $\frac{n}{2}$th item, l = lower limit of the median class, C = width of the class interval, f = frequency of the median class, m = cumulative frequency of the class just preceding the median class.

Mean from the deviation method (Short cut method) $\bar{x} = A + C(\frac{\Sigma f_i d_i}{N})$ where A = Assumed mean, C = width of the class,

$d_i = \frac{x_i - A}{C}$

Mean Deviation (M.D) of ungrouped data about mean $= \frac{\Sigma|x_i - \bar{x}|}{n}$

Mean Deviation (M.D) of ungrouped data about median $= \frac{\Sigma|x_i - M|}{n}$

Mean Deviation (M.D) of ungrouped data about mean $= \frac{\Sigma f_i|x_i - \bar{x}|}{n}$

Mean Deviation (M.D) of grouped data(discrete data) about median

$= \frac{\Sigma f_i|x_i - M|}{n}$ where M= the xi whose c.f. is equal or just greater than $\frac{N}{2}$ = $N = \Sigma f_i$

Mean Deviation (M.D) grouped data (continuous data) about mean $= \frac{\Sigma f_i|x_i - \bar{x}|}{N}$

where $\bar{x}$ is calculated mean using step deviation.

Mean Deviation (M.D) of grouped data (discrete data) about median

$= \frac{\Sigma f_i|x_i - M|}{n}$ where $M = l + \frac{c}{f}(\frac{N}{2} - m)$

variation of grouped (discrete)data $= \sigma^2 = \frac{\Sigma(x_i - \bar{x})^2}{n}$

Standard deviation $\sigma = \sqrt{\frac{\Sigma(x_i - \bar{x})^2}{n}}$

coefficient of variance = C.V = $\frac{\sigma}{\bar{x}} \times 100$

or C.V = $\frac{\text{Standard Deviation}}{\text{Mean}}$

SHORT ANSWER QUESTIONS

1.Find the mean deviation for the data 6, 7, 10, 12, 13, 4, 12, 16.

Sol: Given the observations 6, 7, 10, 12, 13, 4, 12, 16 are 8 in number i.e., n = 8

Mean $(\bar{x}) = \frac{6+7+10+12+13+4+12+16}{8} = \frac{80}{8}$ = 10, the deviations from the mean $(x_i - \bar{x})$ are 6-10 = -4, 7-10, = -3, 10-10 =0, 12-10 =2, 13-10 =3, 4 -12 = -8, 12-10 =2, 16-10 =6.

The absolute values of the deviations are 4, 3, 0, 2, 3, 6, 2, 6 The mean deviation about the mean(M.D.) $= \frac{\Sigma|x_i - \bar{x}|}{n}$

$= \frac{4+3+0+2+3+6+2+6}{8} = \frac{26}{8} = 3.25$

2. Find the mean deviation about median for the data 13, 17, 16, 11, 13, 10, 16, 11, 18, 12, 17.

Ans: The ascending order of the observations is 10, 11, 11, 12, 13, 16, 16, 17, 17, 18, the number of observations 11 (odd). Median of the given data is M = $(\frac{11+1}{2})^{th}$observation i.e., 6th term = 13.

The deviations of observations from the median are 13 – 13 =0, 17 -13 = 4, 16-13 =3, 11-13 = -2, 13-13 =0, 10-13 = -3, 16-13 = 3, 11-13 = -2, 18 -13 = 5, 12- 13 = -1, 17-13 =4, the absolute values of the deviations are 0, 4, 3, 2, 0, 3, 3, 2, 5, 1, 4.

The men deviation from the median is

M. D = $\frac{\Sigma|x_i - M|}{n}$

$= \frac{0+4+3+2+0+3+3+2+5+1+4}{11} = \frac{27}{11} = 2.45$

3. Find the variance and standard deviation for the data 5, 12, 3, 18, 6, 8, 2, 10.

Sol: Mean of the given data $\bar{x} = \frac{\Sigma x_i}{N}$ = $\frac{5+12+3+18+6+8+2+10}{8} = \frac{64}{8} = 8$

the deviation of observations from the mean are 5-8 =-3, 12-8 = 4, 3-8 = -5, 18- 8 = 10, 6-8 = -2, 2-8 = -4, 10-8 =2 the absolute values of the deviations are 3, 4, 5, 10, 2, 0, 6, 2

variance $\sigma^2 = \frac{\Sigma(x_i - \bar{x})^2}{n}$ = $\frac{3^2+4^2+5^2+10^2+2^2+0^2+6^2+2^2}{8}$ = $\frac{9+16+25+100+4+0+36+4}{8} = \frac{194}{8} = 24.25$

standard deviation $\sigma = \sqrt{24.25} = 4.95$

4. The coefficients of variation of two distributions are 60 and 70 and their standard deviations are 21 and 16 respectively. Find their arithmetic mean.

Sol: Given coefficient of variance of first distribution is C.V = 60

we know that C.V = $\frac{\sigma}{\bar{x}} \times 100$

$=> \bar{x} = \frac{\sigma}{CV} \times 100 = \frac{21}{60} \times 100 = 35$

coefficient of variance of second distribution is C.V = 70

we know that C.V = $\frac{\sigma}{\bar{x}} \times 100$

$=> \bar{x} = \frac{\sigma}{CV} \times 100 = \frac{16}{70} \times 100 = 22.85$

LONG ANSWER QUESTIONS

5. Find the mean deviation about the mean for the given data using step deviation method.

Marks obtained	0-10	10-20	20 - 30	30 - 40	40-50
Num— stu-	5	8	15	16	6

Sol:

Class	fi	xi	di = $\frac{x_i - A}{10}$	fidi	$\lvert x_i - \bar{x}\rvert$	fi $\lvert x_i - \bar{x}\rvert$
0-10	5	5	-2	-10	22	110
10-20	8	15	-1	-8	12	96
20-30	15	25 A	0	0	2	30
30-40	16	35	1	16	8	128
40-50	6	45	2	12	18	108
	50			10		472

N = 50, mean $\bar{x} = A + C\left[\frac{\Sigma f_i d_i}{N}\right] = 25 + 10\left[\frac{10}{50}\right]$ = 25 +2 = 27, mean deviation about the mean

M.D. = $\frac{1}{N}\sum_{i=1}^{5} fi\,|x_i - \bar{x}|$

$= \frac{1}{50}(472) = 9.44$

INTER SPECIAL MATHS - II A

6. Calculate the variance and standard deviation of the following continuous frequency distribution.

Marks	30 - 40	40 - 50	50 - 60	60 - 70	70 - 80	80 - 90	90 - 100
Num- of stu-	3	7	12	15	8	3	2

Sol:

Class	fi	xi	di = $\frac{x_i - 65}{10}$	d_i^2	fidi	fid_i^2
30-40	3	35	-3	9	-9	27
40-50	7	45	-2	4	-14	28
50-60	12	55	-1	1	-12	12
60-70	15	65	0	0	0	0
70-80	8	75	1	1	8	8
80-90	3	85	2	4	6	12
90-100	2	95	3	9	6	18
	50				-15	105

$N = 50, \Sigma f_i d_i = -15, \Sigma f_i d_i^2 = 105$

variance $= \sigma^2 = c^2\left[\frac{\Sigma fidi^2}{N} - \left(\frac{\Sigma fidi}{N}\right)^2\right]$ =

$= 10^2\left[\frac{105}{50} - \left(\frac{-15}{50}\right)^2\right]$

$= 100\left[\frac{105}{50} - \frac{225}{2500}\right]$

$= 100\left[\frac{105}{50} - \frac{225}{2500}\right]$

$= 100\left[\frac{105(50)}{50(50)} - \frac{225}{2500}\right]$

$= 100\left[\frac{5250-225}{2500}\right] = \frac{5025}{50} = 201$

standard deviation $\sigma = \sqrt{201} = 14.18$

7. Find the variance and standard deviation of the following distribution

xi	4	8	11	17	20	24	32
fi	3	5	9	5	4	3	1

Sol: $N = \Sigma f_i$ = 3+5+9+5+4+3+1 =30 and $\Sigma f_i x_i$ = 4(3)+8(5)+11(9)+17(5)+20(4)+24(3)+32(1) = 420, $\bar{x} = \frac{\Sigma f_i x_i}{N} = \frac{420}{30} = 14$

B. LAXMINARAYANA
M.Sc., B.Ed.,
Senior Maths Faculty
9849386253



xi	fi	fixi	$x_i - \bar{x}$	$(x_i - \bar{x})^2$	fi x $(x_i - \bar{x})^2$
4	3	12	-10	100	300
8	5	40	-6	36	180
11	9	99	-3	9	81
17	5	85	3	9	45
20	4	80	6	36	144
24	3	72	10	100	300
32	1	32	15	225	324

Variance $\sigma^2 = \frac{\Sigma fi(x_i - \bar{x})^2}{n} = \frac{1374}{30} = 45.8$

Standard deviation $\sigma = \sqrt{45.8} = 6.77$

PRACTICE QUESTIONS

1.Find the mean deviation about the mean for the 38, 70, 48, 40, 42, 55, 63, 46, 64, 45.

2. Find the mean deviation about the mean for the 3, 6, 10, 4, 9, 10.

ılues of the deviations are 3, 4, 5, 10, 2, 6, 2

ıriance $\sigma^2 = \frac{\Sigma(x_i - \bar{x})^2}{n}$ = $\frac{+4^2+5^2+10^2+2^2+0^2+6^2+2^2}{8}$ = $\frac{\cdot16+25+100+4+0+36+4}{8} = \frac{194}{8} = 24.25$

andard deviation $\sigma = \sqrt{24.25} = 4.95$

The coefficients of variation of two stributions are 60 and 70 and their andard deviations are 21 and 16 spectively. Find their arithmetic ean.

ol: Given coefficient of variance of first stribution is C.V = 60

e know that C.V = $\frac{\sigma}{\bar{x}} \times 100$

$\bar{x} = \frac{\sigma}{CV} \times 100 = \frac{21}{60} \times 100 = 35$

efficient of variance of second stribution is C.V = 70

e know that C.V = $\frac{\sigma}{\bar{x}} \times 100$

$\bar{x} = \frac{\sigma}{CV} \times 100 = \frac{16}{70} \times 100 = 22.85$

ONG ANSWER QUESTIONS

Find the mean deviation about the ean for the given data using step eviation method.

Marks obtained	0-10	10-20	20 - 30	30 - 40	40-50
Num— stu-	5	8	15	16	6

ol:

ass | fi | xi | di | fidi | |xi | fi

మంత్రి జగదీష్‌రెడ్డిని కలిసిన టీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి షోయబ్


మంత్రి జగదీష్‌రెడ్డికి పుష్పగుచ్ఛం ఇస్తున్న షోయబ్

మిర్యాలగూడ అర్బన్ : రాష్ట్ర విద్యుత్, ఎస్సీ కులాల అభివృద్ధి శాఖ మంత్రి జగదీష్ రెడ్డిని టీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ షోయబ్ సోమవారం జిల్లా కేంద్రంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సర కానుకగా సాగుకు 24 గంటలు నిరంతర విద్యుత్ సరఫరా చేయడంపట్ల మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మంత్రి జగదీశ్వర్‌రెడ్డికి ఆయన పుష్పగుచ్ఛం ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్న సీఎం కేసీఆర్‌కు, మంత్రులకు టీఆర్ఎస్వీ నాయకులు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు.

కొత్త సంవత్సరం కానుకగా నిరంతర విద్యుత్

• టీఆర్ఎస్ సాగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి నోముల నర్సింహయ్య • పార్టీ కార్యాలయాల్లో ఘనంగా న్యూఇయర్ వేడుకలు

హాలియా, నమస్తే తెలంగాణ : కొత్త సంవత్సరం కానుకగా ప్రభుత్వం రాష్ట్రంలోని రైతులకు సాగుకు 24గంటల ఉచిత విద్యుత్‌ను అందజేస్తున్నదని టీఆర్ఎస్ నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి నోముల నర్సింహయ్య అన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన కేక్ కట్ చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తున్నదని అన్నారు. ప్రభుత్వ సబ్సిడీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్కలూరి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు అల్లిపెద్దిరాజు, ఎన్నమల్ల సత్యం, పోశం శ్రీనివాస్‌గౌడ్, వెంపటి శంకరయ్య, బహునూతల నరేందర్, వర్ర వెంకట్‌రెడ్డి, కామిరెడ్డి ఎల్లారెడ్డి, ఇరిగి పెద్దులు, సురభి రాంబాబు, నల బోతు వెంకటయ్య, అబ్దుల్‌అలీం, షేక్ గౌస్, కోణాల శివయ్య, ఇండ్ల అంజిబాబు, ఆవుల సైదులు, దుండిగల శ్రీను, పగడాల సైదులు, దోరేపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.


హాలియా : టీఆర్ఎస్ కార్యాలయంలో కేక్ కట్ చేసి పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి నోముల నర్సింహయ్యకు తినిపిస్తున్న నాయకులు

రైతు సంక్షేమానికి ప్రభుత్వ కృషి..

నాగార్జునసాగర్ : రైతు సంక్షేమానికి టీఆర్ఎస్ ప్రభుత్వ నిరంతరం కృషి చేస్తున్నదని నోముల నర్సింహయ్య అన్నారు. హిల్‌కాలనీ టీఆర్ఎస్ కార్యాలయంలో ఆయన కేకును కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి మాట్లాడారు. సాగుకు నిరంతర ఉచిత విద్యుత్ అందిస్తున్న ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతున్నదని అన్నారు. కార్యక్రమంలో పెద్దవూర టీఆర్ఎస్ మండలాధ్యక్షులు కర్న బ్రహ్మానంద రెడ్డి, కన్వీనర్ వల్లపురెడ్డి, హిల్‌కాలనీ,పైలాన్ అధ్యక్షులు సుధీర్‌కుమార్, సల్లోజు శేఖరాచారి, హిల్‌కాలనీ కార్యదర్శి శివనాగులు, గజ్జెల లింగారెడ్డి, గుంటక వెంకటరెడ్డి, రవి, మన్సూర్, జహంగీర్, చాంద్‌పాషా, మహేష్, మల్లయ్య పాల్గొన్నారు.

అడవి జంతువులను వేటాడితే కఠిన చర్యలు

• ఎఫ్ఆర్ఓ సర్వేశ్వర్

చందంపేట : నల్లమల అటవీ ప్రాంతంలోని వన్య ప్రాణులను వేటాడితే అటవీ శాఖ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎఫ్ఆర్ఓ సర్వేశ్వర్ హెచ్చరించారు. సోమవారం మండలంలోని నేరుట్ల తండా, చెవుట్ల తండా సమీపంలోని అటవీ ప్రాంతాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని కంబాలపల్లి, రేకులవలయం, పోగిళ్ల, సర్కిల్ తండా, గువ్వలగుట్ట, రేకులగడ్డ, చిత్రియాల గ్రామాల్లో రాత్రివేళ పంట పొలాల వద్ద అక్రమంగా విద్యుత్ తీగలను ఏర్పాటు చేసి జంతువులను వేటాడుతున్నారని సమాచారం ఉందన్నారు. అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అటవీ ప్రాంతంలో పర్యటిస్తే కెమెరా ట్రాప్స్ ద్వారా గుర్తించి కేసు నమోదు చేస్తామన్నారు. అటవీ ప్రాంతంలో అక్రమంగా చెట్లను నరికినా, వ్యవసాయ పొలాల సమీపంలో అటవీ భూములను ఆక్రమించినా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

దర్వేశిపురం ఆలయంలో భక్తుల కోలాహలం

కనగల్ : దర్వేశిపురం(పర్వతగిరి) శ్రీరేణుక ఎల్లమ్మ ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకొని మొక్కు చెల్లించుకున్నారు. భారీగా భక్తుల రాకతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ సిబ్బంది ఏర్పాట్లు చేశారు. అమ్మవారికి కుంకుమార్చన తదితర పూజ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పాలకూరి గణేశ్‌గౌడ్, ఈఓ విశ్వనాథశర్మ, పాలకమండలి సభ్యులు సభ్యులు కంచరకుంట్ల రవీందర్‌రెడ్డి, బైరు నాగేష్, అరెకంటి నర్సింహ, కంచరకుంట్ల వెంకట్‌రెడ్డి ఎదుళ్ల లింగారెడ్డి, జినుకుంట్ల సైదులు, చెనగాని రామచంద్రు, సత్యనారి, పెద్ద రాములు, నీలకంఠం భారతమ్మ, లింగస్వామి పాలకమండలి సభ్యులు తదితరులున్నారు.

ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలి

• ఎంపీపీ రవీన • బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం


బాధితుడికి ఆర్థిక సాయం అందజేస్తున్న ఎంపీపీ రవీన

వేములపల్లి : ఆపదలో ఉన్న వారికి చేయూతనందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎంపీపీ నామిరెడ్డి రవీనాకరుణాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని ముల్కపట్నం గ్రామంలోని పేద కుటుంబానికి చెందిన కారింగుల నాగరాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి జీవనంభారంగా మారింది. విషయం తెలుసుకున్న ఎంపీపీ రూ.5వేలు, సర్పంచ్ జానకిరాములు రూ.1000, టీఆర్ఎస్ గ్రామ నాయకుడు పాదూరి కిరణ్ రెడ్డి రూ.3వేలు బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా జేరిపోతుల నర్సయ్య మృతి చెందగా వారి కుటుంబానికి ఎంపీపీ రూ.3 వేలు, సర్పంచ్ రూ.1000 సహాయం అందజేశారు. కార్యక్రమంలో పాండు, రాములు, సైదులు, జానకిరాములు, వీరారెడ్డి, వెంకటయ్య, శ్రీనివాస్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయానికి పోటెత్తిన భక్తులు

చింతపల్లి : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సోమవారం మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఆదివారం అర్ధరాత్రి నుంచే ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు కొనసాగాయి. ఆలయంలో భజన నిర్వహించి అనంతరం రాత్రి 11.45 తర్వాత సాయి నాథుడికి ప్రత్యేక హారతి అందించి నూతన సంవత్సర వేడుకలకు స్వాగతం పలికారు. అనంతరం భక్తులందరి సమక్షంలో ప్రత్యేకంగా తయారు చేసిన కేకును కట్ చేసి పంపిణీ చేశారు. అలాగే సోమవారం ఉదయం సాయిబాబాకు ప్రత్యేక పంచామృత అభిషేకం నిర్వహించారు. అదేవిధంగా గణపతి హోమం, రుద్ర హోమం, చండీయాగం నిర్వహించారు. స్వామివారి దర్శనార్థం వచ్చిన భక్తులకు అన్నదానం చేశారు. ఆలయంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను కట్టిపడేశాయి. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటి ధనుంజయ్య, ప్రధాన కార్యదర్శి కొమిరిశెట్టి వెంకటయ్య, ఊరె కృష్ణయ్య, కుంబం పుల్లారెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


సాయిబాబాను దర్శించుకుంటున్న భక్తులు

గ్రహ గమనాలు

గొల్లపెల్లి సంతోష్ కుమార్ శర్మ

మేషం : స్నేహితులు, బంధువులను కలుసుకుంటారు. కొత్త స్నేహాలు పరిచయాలు ఏర్పడతాయి. ఖర్చులు ఎక్కువగా ఉంటాయి. ఆధ్యాత్మిక క్షేత్ర సందర్శన కానీ, ప్రయాణం కానీ చేస్తారు. విదేశీ ప్రయాణంకు సంబంధించిన ఒక ముఖ్య సమాచారం తెలుస్తుంది. పనులు పూర్తిచేయగలుగుతారు. చర్చలు సఫలం అవుతాయి.

వృషభం : వాయిదా పడుతున్న పనులు పూర్తి చేయటానికి అనుకూల సమయం. పై అధికారులను కలవటానికి అలాగే ముఖ్యమైన ఒప్పందాలకు కూడా అనుకూలించే దినం. అనుకోని బహుమతులు కానీ, ప్రశంసలు కాని పొందుతారు. మిత్రులు, బంధువుల సహాయం అందుకుంటారు. అనుకోని వ్యక్తులను కలుసుకుంటారు.

మిథునం : రోజువారీ పనులనుంచి విశ్రాంతి కోరుకుంటారు. ఆధ్యాత్మిక విషయాలపై ఆసక్తి ఎక్కువగా చూపుతారు. గురువులను లేదా ఆధ్యాత్మిక వేత్తలను కలుస్తారు. ప్రయాణంలో అడ్డంకుల కారణంగా విసుగుకు లోనవుతారు. ఇంట్లోకి కొత్తవస్తువులు కొనటం కానీ, సర్దటం కానీ చేస్తారు. ఆర్థికంగా సామాన్యంగా ఉంటుంది. పరీక్షలు రాస్తున్నవారు విజయం సాధిస్తారు.

కర్కాటకం : మానసికంగా కొంత ఆందోళనతో ఉంటారు. ఒక సంఘటన కారణంగా మీ మనసు చెదురుతుంది. ఆర్థిక నష్టం, కోపం, అనారోగ్యం, కలహాలు, ఆందోళన మొదలైన భయం ఈ రోజు సూచించబడ్డాయి. మీ ఆవేశాన్ని, కోపాన్ని అదుపులో ఉంచుకోవటం మంచిది. శివున్ని పూజించండి.

సింహం : ఇతరులతో సంబంధ, బాంధవ్యాలు పెంచుకోవటానికి, ఒప్పందాలను, అంగీకారాలను కుదుర్చుకోవటానికి అనుకూల దినం. మీ జీవిత భాగస్వామితో కలిసి ప్రయాణం చేస్తారు. మీ ప్రేమను, ఆప్యాయతను వ్యక్తం చేయటానికి అనువైన దినం. పిల్లల ఆరోగ్యం, విద్యా విషయంగా కొంత ఆందోళన చెందుతారు.

కన్య : వివాదాలు ముఖ్యంగా భూమి సం బంధ వివాదాలు పరిష్కరించుకోవటానికి అనుకూల దినం. మీ మాట నెగ్గుతుంది. అనుకూల ఫలితం పొందుతారు. ఆర్థిక లాభాలుంటాయి. జీవిత భాగస్వామి అనారోగ్యం కొంత ఆందోళనకు కారణమవుతుంది. గృహ, వాహన సంబంధ కొనుగోళ్లు చేస్తారు. వాయిదా పనులు పూర్తవుతాయి.

తుల : మీ పిల్లలతో ఆనందంగా గడుపుతారు. వారికి సంబంధించిన పనులు పూర్తి చేయగలుగుతారు. అలాగే మీ ప్రేమను మీరు ప్రేమించిన వ్యక్తికి చెప్పటానికి అనుకూల దినం. మానసికంగా ఉత్సాహంగా ఉన్నప్పటికీ, తెలియని చిన్న ఆందోళన మనసులో ఉంటుంది. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం.

వృశ్చికం : ఈ రోజు ఇంట్లో ప్రశాంతంగా ఉండటానికి ఇష్టపడతారు. సెలవైనప్పటికీబయటకెళ్లటంకంటే ఇంట్లో కుటుంబ సభ్యులతో గడపాలని కోరుకుంటారు. గృహసంబంధ వ్యవహారాలకు అనుకూల దినం. ఆర్థికంగా అనుకూలంగా ఉంటుంది. బంధువులను కలుసుకుంటారు. రావలసిన డబ్బు చేతికందుతుంది.

ధనుస్సు : చేపట్టిన పనులు విజయవంతంగా పూర్తి చేస్తారు. షాపింగ్ చేయటం కాని, మిత్రులను కలవటం కానీ చేస్తారు అలాగే వాహన కొనుగోలు కాని, రిపేర్ చేయించటం కానీ చేస్తారు. భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవటం మంచిది. అత్యుత్సాహం కారణంగా అనుకోని గొడవల్లో ఇరుక్కునే అవకాశముంటుంది.

మకరం : ఆర్థికంగా సామాన్యంగా ఉంటుంది. పాతబాకీలువసూలయినప్పటికీ, అందుకు తగిన ఖర్చుపైన పడటంతో వచ్చిన డబ్బు వచ్చినట్టే పోతుంది. పెట్టుబడులకు, వ్యాపార లావాదేవీలకు అనువైన రోజు కాదు. ఇంటికి ఏదైనా వస్తువు కొనుగోలు చేస్తారు. బంధువుల కారణంగా డబ్బు ఖర్చయ్యే అవకాశముంటుంది.

కుంభం : రుచికరమైన ఆహారం లభిస్తుంది. మిత్రులు, బంధువులతో కలిసి ఏదైనా శుభకార్యంలో పాల్గొంటారు. అనుకున్న పనులు ఎటువంటి ఆటంకం లేకుండా పూర్తి చేయగలుగుతారు. ఆర్థికంగా అనుకూలిస్తుంది. అనుకోని ధనలాభం కలుగుతుంది. కుటుంబ సభ్యుల సహాయసహకారాలు అందుకుంటారు.

మీనం : కొంత బద్ధకంగా గడుపుతారు. ఏ పని చేయటానికి ముందుకురారు. కుటుంబ సభ్యుల కోపానికి గురవుతారు. ప్రయాణంలో జాగ్రత్త అవసరం. మిత్రులతో కానీ, దగ్గరి బంధువులతో కాని వివాదం జరగటం లేదా వారు మిమ్మల్ని అపార్థం చేసుకోవటం జరగవచ్చు. భూ సంబంధ వ్యవహారాలకు అనుకూల దినం కాదు.

సలహాలు సూచనల కోసం.. onlinejyotish.comని చూడండి

ఆసరా పెరిగింది..!



- జిల్లాలో 1,39,229 మందికి పింఛన్
- 2017లో కొత్తగా 12,800 మందికి మంజూరు
- నెలకు రూ.14.93 కోట్లు అందిస్తున్న ప్రభుత్వం

(సూర్యాపేట, నమస్తే తెలంగాణ)
దివ్యాంగులు, వితంతువులు, వృద్ధులు, చేనేత, కల్లుగీత కార్మికులు, ఒంటరి మహిళలకు ప్రభుత్వం అందించే ఆసరా పింఛన్లు జిల్లాలో పెరిగాయి. నూతన జిల్లాగా ఏర్పడినప్పటి నుంచి జిల్లాలో పింఛన్‌దారుల సంఖ్య 1,29,854 మంది ఉండగా.. డిసెంబర్- 2016 నుంచి డిసెంబర్ -2017 వరకు ఈ సంఖ్య 1,39,229కు చేరింది. కొత్తగా 12,800మందికి పింఛన్లు మంజూరయ్యాయి. నిరుపేదలకు ఆసరా ఇచ్చేందుకు ప్రతి నెల ప్రభుత్వం రూ.14.93కోట్లు వెచ్చిస్తున్నది. అర్హులైన లబ్ధిదారులను ఎప్పటికప్పుడు జాబితాలో నమోదు చేస్తుండగా వారి సంఖ్య పెరుగుతూ వస్తున్నది.

అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందినప్పుడే సమాజంలో అభివృద్ధి జరుగుతుందని ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపుతో జిల్లాలో పక్కాగా అమలవుతున్నది. రాష్ట్ర విద్యుత్, ఎస్సీ కులాల అభివృద్ధి శాఖల మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి నిరంతర పర్యవేక్షణలో జిల్లాలో సంక్షేమ పథకాలను అందిస్తున్నారు. సమైక్య పాలనలో వికలాంగులు, వితంతువులు, వృద్ధులకు చాలీచాలని పింఛన్ ఇవ్వగా.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత వికలాంగులకు రూ. 1,500, వితంతువులు, వృద్ధులు, చేనేత కార్మికులకు, కల్లు గీతకార్మికులకు రూ.1,000 చొప్పున అందిస్తున్నారు. ఒంటరి మహిళలకు సైతం ఆసరా అందించాలని ప్రభుత్వం నిర్ణయించడంతో జిల్లాలోని 6,426 మంది ఒంటరి మహిళలను గుర్తించి వారికి రూ.1,000 చొప్పున పంపిణీ చేస్తున్నారు. వీరితోపాటు ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు సైతం రూ.1,000 చొప్పున ఆసరా పింఛన్ అందిస్తున్నారు. ఇలా జిల్లాలో 1,39,229 మందికి నెలకు రూ.14.93 కోట్ల ఆసరా పెన్షన్ ప్రభుత్వం అందిస్తున్నది. నెలకు రూ.14.93 కోట్ల చొప్పున ఏడాదికి జిల్లాలో సుమారు రూ.150 కోట్ల మేర పింఛన్ల రూపేన ప్రభుత్వం పంపిణీ చేస్తున్నది.

ఈ ఏడాది 12,800 నూతన పింఛన్లు

నూతన జిల్లాగా ఏర్పడినప్పటికి జిల్లాలో పెన్షన్‌దారుల సంఖ్య 1,29,854 మంది ఉన్నారు. డిసెంబర్- 2016 నుంచి డిసెంబర్ -2017 వరకు ఈ సంఖ్య 1,39,229కు చేరింది. గత ఏడాది మొత్తం 12,800 నూతన పెన్షన్లను ప్రభుత్వం మంజూరు చేసింది. గత సంవత్సరం ప్రభుత్వం కొత్తగా పెన్షన్ ఇచ్చిన వాటిలో వృద్ధాప్య పింఛన్లు-2052, వికలాంగులకు- 1059, వితంతువులకు 2843, చేనేత కార్మికులకు 83, గీత కార్మికులకు 337, ఒంటరి మహిళలకు 6426 ఉన్నాయి.

మండలాల వారీగా పింఛన్‌దారుల వివరాలు

సూర్యాపేట జిల్లాలో 23 మండలాలతోపాటు మూడు మున్సిపాల్టీలలో ప్రభుత్వం పింఛన్లు అందిస్తున్నది. వీటిలో మండలాల వారీగా పెన్షన్లు తీసుకునే వారి వివరాలు ఇలా ఉన్నాయి. అనంతగిరిలో -2,852, ఆత్మకూర్(ఎస్)-7,520, చిలుకూరు- 4,825, చింతలపాలెం – 3,846, చివ్వెంల – 5,782, గరిడేపల్లి – 7,926, హుజూర్‌నగర్ రూరల్ – 3,392, హుజూర్‌నగర్ మున్సిపాల్టీ – 3,932, జాజిరెడ్డిగూడెం- 5,281, కోదాడ రూరల్ – 7,341, కోదాడ మున్సిపాల్టీ- 4,935, మద్దిరాల –4,570, మఠంపల్లి- 5,868, మేళ్ల చెర్వు- 4,650, మోతె –6,986, మునగాల- 5,795, నడిగూడెం–3,683, నాగారం – 3,215, నేరేడుచర్ల- 5,145, నూతనకల్ – 5,215, పాలకీడు– 2,709, పెన్‌పహడ్ –6,072, సూర్యాపేట రూరల్- 7,087, సూర్యాపేట మున్సిపాల్టీ- 8,397, తిరుమలగిరి –5,048, తుంగతుర్తి – 6,128 మంది పెన్షన్ దారులు ఉన్నారు. వీరితోపాటు జిల్లా వ్యాప్తంగా 1,022 మంది ఆర్ట్ పెన్షన్‌దారులు ఉన్నారు. దీంతో జిల్లా వ్యాప్తంగా 1,39,225 మందికి పెన్షన్ దారులు ఉన్నారు.

అర్హులందరికీ మంజూరు చేస్తున్నాం



జిల్లాలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఆసరా పింఛన్లు అందిస్తున్నాం. ఈ 2017లో సుమారు 12,800 మందికి నూతన పింఛన్లు ఇచ్చాం. దరఖాస్తులు అందిన వెంటనే విచారణ చేసి వారిని అర్హుల జాబితాలో చేర్చాం. ప్రభుత్వం అందిస్తున్న ఈ పెన్షన్లు ఎంతో ఉపయోగపడుతున్నాయి. ఆర్థిక సహాయాన్ని వారి అవసరాల కోసం ఉపయోగించుకుంటున్నారు. పెన్షన్ల పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు కలిగించినా వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలి.

–సుందరి కిరణ్‌కుమార్, జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ అధికారి, సూర్యాపేట

పోలీస్ సిబ్బందికి రివార్డ్స్

కుడకుడ రోడ్డు : ఈ నెల 5న సూర్యాపేటలో తూనికల కొలతల కార్యాలయం తగలబెట్టిన కేసును చేధించిన సూర్యాపేట పోలీసు సిబ్బందికి, గడిసిన ఏడాదిలో కేసుల దర్యాప్తు, దొంగతనం కేసుల పట్టివేత, ప్రాపర్టీ రికవరీ తదితరాల్లో ఉత్తమంగా కృషి చేసి పోలీసు సిబ్బందికి, అధికారులకు ఎస్పీ ప్రకాష్‌జాదవ్ నూతన సంవత్సరం సందర్భంగా రివార్డులు అందజేశారు. ప్రతిభ చూపేవారిని ప్రోత్సహించడం కోసం రికార్డులు ఎల్లప్పులు అందజేస్తామన్నారు. రివార్డులు అందుకున్న వారిలో నజీరుద్దీన్(ఎస్‌ఐ కోదాడ), బాసిత్(ఎస్‌ఐ సూర్యాపేటటౌన్), డేవినయిల్‌కుమార్(ఎస్‌ఐ, సూర్యాపేటటౌన్), విద్యాసాగర్(ఏఎస్‌ఐ, సూర్యాపేటటౌన్), కుశలవ(ఏఎస్‌ఐ, సూర్యాపేటటౌన్), వెంకన్న(హెచ్‌సి సూర్యాపేటటౌన్), మనోహరచారి (పీసీ కోదాడటౌన్), రామారావు (పీసీ కోదాడ), మనోహర్(పీసీ హుజూర్‌నగర్), శ్రీను(పీసీ అనంతగిరి), శ్రీనివాస్(పీసీ చిలుకూరు), వెంకటేశ్వర్లు(పీసీ మఠంపల్లి), శ్రీనివాస్‌చారి(పీసీ గరిడేపల్లి), నరసింహారావు(పీసీ కోదాడటౌన్), కరుణాకర్(పీసీ సూర్యాపేటటౌన్), కృష్ణయ్య (పీసీ సూర్యాపేటటౌన్), శ్రీనివాస్(పీసీ సూర్యాపేటటౌన్), యాదగిరి (పీసీ సూర్యాపేటటౌన్), సుధాకర్(పీసీ సూర్యాపేటటౌన్), దయాకర్(పీసీ సూర్యాపేటటౌన్), సైదులు(పీసీ సూర్యాపేటటౌన్), రాజు(పీసీ సూర్యాపేటటౌన్)లు ఉన్నారు.

యాదాద్రిలో భక్తజన సందోహం

యాదగిరిగుట్ట టౌన్ : నూతన ఆంగ్ల సంవత్సరం పురస్కరించుకుని యాదాద్రి కొండ సోమవారం భక్తులతో కిక్కిరిసి పోయింది. పుష్కరిణి, కల్యాణ కట్ట, ప్రసాదాల విక్రయశాల, ఆలయ తిరు వీధులు భక్తులతో సందడిగా మారాయి. ఉదయం విష్ణు పుష్కరిణిలో స్నానమాచరించిన భక్తులు క్షేత్రపాలకుడైన శ్రీ ఆంజనేయస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీవారి దర్శనం కోసం క్యూలైన్లలో భక్తులు భారులు తీరారు. దర్మ దర్శనానికి 5 గంటలు, ప్రత్యేక దర్శనానికి 2 గంటల సమయం పట్టింది. శ్రీవారిని సోమవారం సుమారు 30,000 వేల మంది భక్తులు దర్శించుకున్నారు. శ్రీ సత్యనారాయణస్వామి సామూహిక వ్రతాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కొండపైన అనుబంధ ఆలయమైన పర్వత వర్ధనీ సమేత శ్రీ రామలింగేశ్వరస్వామి ఉపాలయంలో శివునికి అభిషేకం, అర్చనలతోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అర్చకులు స్వామివారి తీర్ధ ప్రసాదాలు అందించి ఆశీర్వచనం చేశారు. పాత లక్ష్మీనరసింహస్వామివారి సన్నిధిలో భక్తుల సందడి నెలకొంది. రద్దీ కారణంగా కొండపైకి వాహనాలను అనుమతి నిరాకరించిన పోలీసులు భక్తుల సౌకర్యార్థం కొండ కింద తులసీ వనంలో


దర్మదర్శనం క్యూలైన్‌లో బారులు తీరిన భక్తులు

పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు చేశారు. భక్తుల సందడి ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో పట్టణ పోలీసుల బృందం చర్యలు చేపట్టారు.

శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు..

యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని సోమవారం మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే కనకారెడ్డి, ఎమ్మెల్సీ రాజ్ గోపాల్‌రెడ్డి, టీఎస్ఎస్‌పీడీసీఎల్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, వైటీడీఏ వైస్ చైర్మన్ కిషన్‌రావులు వేరువేరుగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ మర్యాదలతో అర్చకులు, అధికారులు స్వాగతం పలికి దగ్గరుండి శ్రీవారి దర్శనం చేయించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందించి స్వామివారి ఆశీస్సులు అందజేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అధికారులు పూర్తి ఏర్పాట్లు చేశారు.


ఆలయ తిరువీధుల్లో భక్తుల రద్దీ


అష్టోత్తర పూజలో పాల్గొన్న భక్తులు


సీఎం కేసీఆర్‌తో ఎంపీ గుత్తా, ఎమ్మెల్యేలు భాస్కర్‌రావు, రవీంద్రకుమార్

సీఎం కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ గుత్తా, చాడ, ఎమ్మెల్యేలు

చిట్యాల : నూతన సంవత్సరానికి పురస్కరించుకొని సోమవారం సీఎం కేసీఆర్‌ను నల్లగొండ ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి, టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఎమ్మెల్యేలు భాస్కర్‌రావు, రవీంద్రకుమార్, నార్మాక్ చైర్మన్ గుత్తా జితేందర్‌రెడ్డి, నార్మాక్ కార్మిక నాయకుడు కర్నాటి ఉప్పల వెంకట్‌రెడ్డి ఉన్నారు.


సీఎం కేసీఆర్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలుపుతున్న చాడ కిషన్‌రెడ్డి

ఆధునిక వ్యవసాయంపై అధ్యయనం

- జిల్లా నుంచి ఇజ్రాయిల్‌కు వెళ్లనున్న 65మంది వ్యవసాయాధికారులు
- క్షేత్రస్థాయిలో సాగు పద్ధతులను పరిశీలించనున్న బృందం
- రాష్ట్రవ్యాప్తంగా వేయి మందికి అవకాశం
- వ్యవసాయరంగ అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

నల్లగొండ, నమస్తే తెలంగాణ : సమైక్య పాలనలో వ్యవసాయ రంగం కుంటుపడి నేటికి ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొంటున్నది. ప్రత్యేక రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం పాత సాగు పద్ధతులకు స్వస్తి చెప్పి ఆధునిక పద్ధతుల వైపు రైతాంగాన్ని ప్రోత్సహించేందుకు చర్యలు చేపట్టింది. ఇందుకుగాను వ్యవసాయాధికారులను అన్ని విధాలా సన్నద్ధం చేస్తున్నది. వివిధ దేశాల్లో విజయవంతంగా అమలు చేస్తున్న సాగు పద్ధతులపై అధ్యయనం చేసేందుకు వ్యవసాయాధికారులను అక్కడికి పంపుతున్నది. ఈ క్రమంలోనే ఎడారి దేశమైన ఇజ్రాయిల్ లో నీటి వనరుల వినియోగం, పంటకు గిట్టుబాటుధర వచ్చేలా ఏర్పాటు చేసుకున్న క్రాఫ్‌కాలనీలు ఆ దేశంలో రైతుల ఆర్థిక స్థితిగతులను మార్చేయడం ప్రపంచపు దృష్టిని ఆకర్షించింది. ఈ నేపథ్యంలో అక్కడ విజయవంతంగా అమలు చేస్తున్న విధానాలను క్షేత్రస్థాయి పరిశీలించేందుకు జిల్లా యంత్రాంగం బయల్దేరనుంది.

ఆధునిక పద్ధతులను అధ్యయనం..

ఇజ్రాయిల్ ఓచిన్న ఎడారి దేశం. నీటి వనరులు తక్కువగా ఉన్న ఆ దేశం వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ప్రపంచ దేశాల చూపును తన వైపు తిప్పుకుంది. బిందు, తుంపర సేద్యం విధానాలను మొదటిసారిగా ప్రపంచానికి పరిచయం చేసింది ఆ దేశ రైతాంగమే. మురుగునీటిని సైతం వృథాపోనివ్వకుండా శుద్ధి చేసి సాగుకు వాడుతున్నారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక అనేక దేశాల ప్రభుత్వాలు అన్నదాతల ఆగ్రహాన్ని చవి చూడటంతోపాటు ఆర్థకంగా నష్టపోతున్నాయి. దీన్ని సైతం అరికట్టేందుకు ఇజ్రాయిల్‌లో క్రాప్‌కాలనీల విధానాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నారు. ఓ ప్రాంతంలో మరో ప్రాంతలో మరో పంటను సాగు చేసి అన్ని వ్యవసాయ ఉత్పత్తులను అందుబాటులోకి తెస్తున్నారు. దీంతో దేశ జనాభాకు సరిపడా వినియోగించుకొని మిగిలిన ఉత్పత్తులను ఇతర దేశాలకు విక్రయించి లాభాలు పొందుతూ వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి పథంలో నడిపుతున్నారు.

పురోగమనం దిశగా నడిపేందుకే..

గత పాలకులు అనాలోచితంగా అమలు చేసిన విధానాలు వ్యవసాయరంగాన్ని అప్పుల ఊబిలోకి నెట్టాయి. ఈ రంగాన్ని అభివృద్ధి చేసి రైతులు ఆర్థికాభివృద్ధి సాధించే దిశగా తెలంగాణ ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. శ్రామిక శక్తి కొరతను అధిగమించేందుకు ఆధునిక యంత్రాలను సబ్సిడీపై అందజేస్తున్నది. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర రావడానికి క్రాప్ కాలనీల ఏర్పాటుపై సర్కార్ దృష్టి పెట్టినది. క్రాప్‌కాలనీలపై దృష్టి సారించాలని వ్యవసాయ, ఉద్యానశాఖ అధికారులకు సూచించిన నేపథ్యంలో ఆ దిశగా ఆయా శాఖల అధికారులు ప్రణాళికలు రూపొందించారు. అయితే ఈ విధానం అమలుపై క్షేత్రస్థాయి పరిశీలన అవసరమని భావించిన సర్కార్ ఇజ్రాయిల్‌ను ఎంపి చేసి క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా అధికారులను పంపిస్తున్నది. 15 రోజుల పాటు వారు ఆ దేశంలో ఉండి వ్యవసాయరంగంలో అవలంభిస్తున్న విధానాలపైన క్షేత్రస్థాయిలో పరిశీలించనున్నారు. భవిష్యత్‌లో వాటిని ఇక్కడ అమలు చేయనున్నారు.

జిల్లా నుంచి 65మందికి అవకాశం....

ఇజ్రాయిల్ దేశంలో వ్యవసాయ రంగ పరిస్థిలను అధ్యయనం చేసేందుకు జిల్లా నుంచి 65మంది అధికారులు ఎంపికయ్యారు. మండల, డివిజన్ వ్యవసాయాధికారులతోపాటు వ్యవసాయ శాఖలో అంతర్భాగమైన ఆత్మ, ఎఫ్‌టీసీ విభాగాల అధికారులు సైతం ఈ పర్యటనకు వెళ్తున్నవారిలో ఉన్నారు. ఇప్పటికే అధికారులకు పాస్‌పోర్టులు, వీసాలు సిద్ధమయ్యాయి. ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాగానే వెళ్లేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. జనవరి మొదటి వారం నుంచే విడతల వారీగా ఇజ్రాయిల్‌కు వెళ్లనున్నారు.

సాగు పద్ధతులను అధ్యయనం చేసేందుకే

ఇజ్రాయిల్ దేశంలో పంటల సాగు విధానాలను తెలుసుకునేందుకే రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయాధికారులను క్షేత్రస్థాయి పరిశీలనకు పంపుతున్నది. జిల్లా నుంచి 65మందిని ఇజ్రాయిల్‌కు పంపాలని నిర్ణయించినది. ఎంపికైన వారు ఇప్పటికే అక్కడికి వెళ్లేందుకు సిద్ధమయ్యారు. ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాగానే బయల్దేరనున్నారు. పర్యటనను ప్రభుత్వం ఖరారు చేయాల్సి ఉంది.

-బి. నర్సింహారావు, జిల్లా వ్యవసాయాధికారి


లాంచీ స్టేషన్ వద్ద పర్యాటకులు

సాగర్‌లో పర్యాటకుల సందడి

నాగార్జునసాగర్ : వరస సెలవుదినాలు రావడంతో సోమవారం సాగర్‌కు పర్యాటకుల తాకిడి పెరిగింది. సాగర్ ప్రధాన జలవిద్యుత్ కేంద్రం వద్ద నుంచి డ్యామ్‌ను చూసేందుకు ఫోటోలు దిగేందుకు పర్యాటకులు పోటీపడ్డారు. శివాలయం ఘాట్ వద్ద వెనుక జలాలు పెరగడంతో పర్యాటకులు నది తీరంలో పుట్టీల్లో విహరించి అనుభూతికి లోనయ్యారు. లాంచీస్టేషన్ వద్ద పర్యాటక సందడి కనిపించింది. నాగార్జునకొండపై చారిత్రక ఆనవాళ్లు తిలకించడం, లాంచీ ప్రయాణం మరపురాని మధురానుభూతిని మిగిల్చిందని పర్యాటకులు ఆనందరం వ్యక్తం చేశారు. పర్యాటకులు అధికంగా రావడంతో లాంచీల ద్వారా రూ.1,00,000 ఆదాయం వచ్చినట్లు పర్యాటక అధికారులు తెలిపారు. పర్యాటకులతో లాంచీస్టేషన్ ప్రాంతం, డ్యామ్ పరిసరాలు, బుద్ధవనం, హోటళ్లు కిటకిటలాడాయి.


లాంచీ స్టేషన్‌కు వెళ్తున్న పర్యాటకులు

వ్యవసాయానికి నిరంతర వెలుగులు

- 24 లక్షల వ్యవసాయ మోటార్లకు ఉచిత విద్యుత్
- సీఎం కేసీఆర్ ఆలోచన, దూరదృష్టి ఫలితమే నిరంతర విద్యుత్
- సాగుకు 24 గంటల ఉచిత విద్యుత్‌ను ప్రారంభించిన మంత్రి జగదీష్‌రెడ్డి

చివ్వెంల : దేశ చరిత్రలో మొదటి సారిగా.. అందరూ ఆసాధ్యమన్న దానిని సుసాధ్యం చేసి రైతులకు ఉచిత 24 గంటల విద్యుత్‌ను అందించిన ఘనత తెలంగాణ ప్రభుత్వాలకే దక్కుతుందని విద్యుత్, ఎస్సీ అభివృద్ధిశాఖల మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం కుడకుడ ఆవాసం కోమటికుంటలో ఆదివారం అర్ధరాత్రి వ్యవసాయ బోరు మోటారు ఆన్ చేసి వ్యవసాయానికి ఉచిత 24గంటల విద్యుత్‌ను మంత్రి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే గృహ వినియోగానికి, పారిశ్రమలకు, వ్యాపార అవసరానికి 24గంటల విద్యుత్‌ను అందించి, సంవత్సరం తిరుగక ముందే రైతాంగానికి 9గంటల విద్యుత్‌ను అందించామన్నారు. మూడేళ్ల కాలంలో 24లక్షలకు పైగా వ్యవసాయ మోటార్లకు ఉచిత విద్యుత్‌ను అందిస్తున్న మొట్ట మొదటి రాష్ట్రంగా భారత దేశంలో తెలంగాణ రికార్డు నెలకొల్పిందన్నారు. సీఎం కేసీఆర్ ఆలోచన దూరదృష్టి ప్రణాళిక, నిరంతర పర్యవేక్షణ ఫలితమే ఇంతటి గొప్ప విజయానికి నాంది అన్నారు. ఇందుకు కిందిస్థాయి లైన్‌మన్ నుంచి సీఎండీ వరకు కృషి చేశారన్నారు. విద్యుత్ లేని ఆ రోజుల్లో అటోమెటిక్ స్టాటర్లు వినియోగించుకోవడం అలవాటైందని, వాటినే కొనసాగిస్తే భూగర్భజలాలు అయిపోయి రైతాంగం ఇబ్బందులు పడే అవకావం ఉందన్నారు. భూగర్భజలాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అందుకే అటోమేటిక్ స్టాటర్లు తొలగించుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశించిన పద్ధతుల్లో బంగారు పంటలు పండించి తెలంగాణ రైతు దేశానికి ఆదర్శం కావాలన్నారు. అనంతరం కుడకుడలో సమీకృత బాలుర విద్యార్థి వసతి గృహంలో నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వై.వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, షెడ్యూల్డ్ కులాల జిల్లా అధికారి కె.దయానందరాణి, ఆర్డీఓ ఎస్.మోహన్‌రావు, నాయకులు రౌతు నర్సింహారావు, ఎస్కె.బాష, గొడ్డేటి సైదులు, ఎంపీటీసీ నాగరాజు, పగిళ్ల శంకర్, ఉట్కూరి సైదులు తదితరులు పాల్గొన్నారు.


డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి


కృష్ణసముద్రం గ్రామంలో పర్యటిస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి

పేదలకు దశల వారీగా డబుల్ బెడ్రూం ఇండ్లు

ఆత్మకూర్.ఎస్ : పేదలకు దశలవారీగా డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మించి ఇవ్వాల నేదే ప్రభుత్వ లక్షమని విద్యుత్, ఎస్సీ అభివృద్ధిశాఖల మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని తుమ్మలపెన్‌పహాడ్ ఆవాస ప్రాంతమైన కృష్ణసముద్రంలో డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. గత ప్రభుత్వాలు ఇండ్లు ఇస్తామని చెప్పడంతో నిరుపేదలు తమకున్న గుడిసెలను తీసేసి, అప్పులు చేసి, బంగారం అమ్మి బునాదులు నిర్మించుకుంటే వారికి ఇండ్లు ఇవ్వకుండా మోసం చేశారన్నారు. వాటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు ఇబ్బందులు కలుగవద్దని డబుల్ బెడ్రూంలు నిర్మించి ఇస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం కృష్ణ సముద్రం ప్రజలతో కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.సురేంద్రమోహన్ మంత్రి జగదీష్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మి, మార్కెట్ చైర్మన్ వై.వెంకటేశ్వర్లు, సర్పంచ్ బెల్లంకొండ మంగమ్మ, ఎంపీటీసీ మేరెడ్డి అనసూర్య, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు, మార్కెట్ వైస్ చైర్మన్ కాకి కృపాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కంచర్ల వెంకటరెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రాజేంద్రప్రసాద్, కోడి రవి, మల్లయ్య, పురుషోత్తం, సత్యనారాయణ, శ్రీను, లింగ, హేమ్లా తదితరులు పాల్గొన్నారు.

చెర్వుగట్టుకు పోటెత్తిన భక్తులు

నార్కట్‌పల్లి : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సోమవారం మండలంలోని చెర్వుగట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవాలయానికి భక్తులు పోటెత్తారు. ఆలయ పరిసరాలు కిక్కిరిసాయి. తెల్లవారు జాము నుంచే ఆలయానికి భక్తుల తాకిడి ప్రారంభమైంది. జిల్లాతో పాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు కోనేటిలో స్నానమాచరించి స్వామివారి దర్శనం చేసుకున్నారు. ఎంపీపీ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి దంపతులు, సర్పంచులు మల్గ రమణ బాలకృష్ణ, పుల్లెంల అచ్చాలు గౌడ్ దంపతులు దేవాలయ నూతన పాలకవర్గ సభ్యులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధానార్చకుడు పోతులపాటి రామలింగేశ్వర శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఇన్‌చార్జి ఈఓ సైకం అంజనా రెడ్డి, సూపరిండెంట్ తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు మౌలిక వసతులను కల్పించారు. కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు మేకల వెంకట్ రెడ్డి, కొల్లోజు శ్రీనివాసులు, గడ్డం పశుపతి, గౌళీకర్ శ్రీను, నాంపల్లి శ్రీను, నల్ల వెంకన్న, రాధారపు విజయలక్ష్మి, ఎ మోహన్ రెడ్డి, బాలెం భిక్షం, మర్రి నర్సింహ, గాదె లతీఫ్, రేగట్టె నర్సింహారెడ్డి, యామ దయాకర్, కనుకు సహాని, దేవాలయ సిబ్బంది వల్లూరి శంకర్, సూరకంటి ఇంద్రసేనారెడ్డి, ఎరిగల శ్రీనివాస్ రెడ్డి, కట్టా రాజయ్య, దేవర లచ్చయ్య, చిక్కుళ్ళ వెంకటయ్య, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.




చెర్వుగట్టు ఆలయంలో దైవదర్శనం కోసం క్యూలైన్లో భక్తుల రద్దీ

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

చండూర్ : మండల వ్యాప్తంగా సోమవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. రావిరాల బజారులో నిర్వహించిన వేడుకల్లో ఎస్ఐ భాస్కర్‌రెడ్డి, బీజేపీ మండలాధ్యక్షుడు రావిరాల శ్రీను, రావిరాల నాగేష్, రుద్ర రాము పాల్గొన్నారు. అదేవిధంగా ఎంపీపీ తోకల వెంకన్న నివాసంలో కేక్ కట్‌చేశారు. 2017సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2018కు స్వాగతం పలికారు. పటాకులతో హోరెత్తించారు. మహిళలు ఆదివారం రాత్రి నుంచే తమ ఇంటి ఎదుట రంగురంగుల ముగ్గులు వేస్తూ సందడి చేశారు.

మర్రిగూడ : పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ...కొత్త సంవత్సరానికి ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. మండల కేంద్రంలో పలు చోట్ల కేక్‌లు కట్‌చేసి ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ కె.కొండల్‌రెడ్డి కేక్‌కట్ చేశారు. పలు గ్రామాల్లో యువతీ, యువకులు నృత్యాలు చేస్తూ నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు.

కస్తూర్బాలో... కస్తూర్బా పాఠశాలలో హెచ్ఎం వాసవీ కేక్ కట్ చేశారు.విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో విద్యనభ్యసించాలన్నారు. అనంతరం విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లీశ్వరి, శోభ, పో లీస్ సిబ్బంది రమేష్, దేవేందర్, వెంకటేశ్వర్లు, కిషన్‌నాయక్, నాగుల్‌మీరా, కృష్ణ, యాదయ్య, రాంబాబు పాల్గొన్నారు.



మర్రిగూడ : కేక్‌కట్ చేస్తున్న ఎస్ఐ కొండల్‌రెడ్డి

మునుగోడు : ప్రజలంతా నూతన సంవత్సరంలో సుఖ సంతోషాలతో ఉండాలని ఎస్ఐ రాములు, కాంగ్రెస్‌జిల్లా ప్రధాన కార్యదర్శి నారబోయిన రవి, టీఆర్ఎస్ జిల్లా కార్యదర్శి గుర్రం సత్యం అన్నారు. సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా అంబేద్కర్ చౌరస్తా వద్ద నిర్వహించిన వేడుకల్లో వారు పాల్గొని కేక్ కట్ చేశారు. స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ జిల్లా నాయకులు దాడి శ్రీనివాస్ రెడ్డి, పూల వెంకటేశ్, పందుల భాస్కర్, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు జంగిలి నాగరాజు, బీసం విజయ్, సాగర్ల లింగస్వామి యాదవ్; జక్కలి లింగస్వామి, తీగల జానీ, తీగల స్వామి పాల్గొన్నారు.



మునుగోడు : నూతన వేడుకల్లో పాల్గొన్న ఎస్ఐ రాములు, నాయకులు

శాలిగౌరారం : 2018 నూతన సంవత్సర వేడుకలను సోమవారం మండలంలోని అన్ని గ్రామాల్లో ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. 2017సంవత్సరానికి వీడ్కోలు పలికి కొత్త సంవత్సరంలో అడుగు పెట్టిన సందర్భంగా మండల ప్రజలు, యువకులు పలు గ్రామాల్లోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు ఇళ్ల ఎదుట ముగ్గులు వేశారు. మండల కేంద్రంలోని జేఎంజే ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఉపాధ్యాయులు కేక్ కట్ చేసి, విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఎంపీపీ లోకసాని లావణ్య, జడ్పీటీసీ ఐతగోని సునిత మండల ప్రజలకు ఒక ప్రకటనలో నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.



శాలిగౌరారం : జేఎంజే స్కూల్‌లో కేక్‌కట్ చేస్తున్న ఉపాధ్యాయులు

వాల్టాకు తూట్లు..!

● తుంగపాడు, పసునూరు వాగుల నుంచి ఇసుక అక్రమ రవాణా

● రాత్రికి రాత్రే తరలింపు ● చోద్యం చూస్తున్న అధికారులు

నాంపల్లి : ప్రభుత్వం ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు వాల్టాచట్టాన్ని తీసుకొచ్చింది. అయినా తుంగపాడు, పసునూరు వాగుల నుంచి ఇసుక తరలింపు ఆగడం లేదు. వ్యాపారులు నిబంధనలకు తిలోధకాలిచ్చి తమ ఇష్టానుసారంగా ఇసుకను తరలిస్తూనే ఉన్నారు. దీనికి తోడు ప్రభుత్వం కొనసాగిస్తున్న పనులను అడ్డుగా పెట్టుకొని కొత్తమంది అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఒక ట్రాక్టర్‌కు ఒక్కరోజు రెండు ట్రిప్పుల వరకే అధికారులు అనుమతి ఇవ్వాల్సి ఉండగా, ఒకే ట్రిప్పుకు అనుమతి తీసుకొని తమ ఇష్టానుసారంగా సమయపాలన పాటించకుండా పలువురు ఇసుకాసురులు ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్నారు.

అర్ధరాత్రి కొనసాగుతున్న దందా..

ఇసుక అక్రమ దందా రాత్రికి రాత్రే కొనసాగుతుంది. వీటిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి అక్రమార్కులపై ఉక్కుపాదం మోపితే తప్పా ఇసుకను కాపాడుకోలేని పరిస్థితి నెలకొంది. అంతేగాకుండా ఇసుక రవాణాతో భూగర్భ జలాలు సైతం తగ్గిపోతున్నాయి. అక్రమ రవాణా ఇలాగే కొనసాగితే సమీప గ్రామాల్లో నీటి కొరత ఏర్పడటంతో వ్యవసాయ భూములు బీడుగా మారే ప్రమాదం ఉంది.

సామాన్యులకు ఇబ్బందులే...

చేతివాటం ప్రదర్శిస్తే అధికారులు అనుమతి ఇస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. కానీ సామాన్యులు మాత్రం దరఖాస్తు చేసుకున్నా ఇసుక రవాణా కు అనుమతి ఇవ్వడం లేదని పలువురు పేర్కొంటున్నారు. అంతేగాకుండా రాత్రి వేళల్లో ట్రాక్టర్ల వేగంతో వచ్చే సౌండ్‌తో పలు గ్రామాల ప్రజలు నిద్రించలేక పోతున్నారు. ఆ సమయంలో ఎదురుగా వస్తే మృత్యువాత పడే అవకాశాలు ఉ న్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి సామాన్యులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవడంతో పాటు అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.



పసునూరు వాగులో ఇసుకను ట్రాక్టర్లలో నింపుతున్న దృశ్యం (ఫైల్)

సమయపాలన కరువు...

ఇసుకను రవాణా చేయడానికిపనిదినాల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకే అనుమతి ఉంది. కానీ, వీరు నిరంతరం ఇసుకను తరలిస్తూనే ఉన్నారు. దీనిపై అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. లేకుంటే వేసవికాలంలో నీటి కొరత ఏర్పడే అవకాశం ఉంది.

ఇసుక అక్రమ రవాణాను ఆపాలి



ఇసుకను ట్రాక్టర్ల యజమానులు అక్రమంగా ఇసుకను నిరంతరం తరలిస్తున్నారు. దీనిపై సామాన్యులు ఎవరైనా ప్రశ్నిస్తే ప్రభుత్వ పనులకని చెప్పడంతో పాటు బెదిరింపులకు పాల్పడుతున్నారు. అధికారులు స్పందించి ఇసుక అక్రమార్కులపై నిఘా ఏర్పాటు చేసి వారిపై చర్యలు తీసుకోవాలి.

– చాపల యాదయ్య, వడ్డెపల్లి

అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు



చట్టానికి విరుద్ధంగా ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. ఇసుక అవసరమున్న వారు ఎవరైనా తమ వద్దకు వస్తే అనుమతి ఇస్తాం. కార్యాలయాల వేళల్లో మాత్రమే ఇసుకను తరలించాలి. రాత్రివేళ్లలో ఎవరైనా ఇసుకను తరలిస్తే అధికారులకు సమాచారం ఇవ్వాలి. తరలించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.

– ఇంద్రవెల్లి హుస్సేన్, తహసీల్దార్, నాంపల్లి

సమాజ సేవలో ముందుండాలి : ధనుంజయ

చింతపల్లి : సమాజ సేవలో యువకులు, సామాజిక సంస్కర్తలు, యువజన సంఘాలు ముందుండాలని చింతపల్లి సాయి బాబా ఆలయ కమిటీ అధ్యక్షుడు మంచికంటి ధనుంజయ అన్నారు. సోమవారం డ్వాబ్‌చే నిర్వహిస్తున్న నల్లగొండలోని అంధుల పాఠశాలకు చెందిన విద్యార్థులకు సాయిబాబా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ చేశారు. 6 నుంచి 16 ఏళ్ల మధ్య గల అంధవిద్యార్థులు ఎవరైనా ఉంటే నల్లగొండలోని అంధ పాఠశాలలో చేర్పిస్తే ఉచితంగా అన్ని రకాల ఉచిత వసతులు ఏర్పాటు చేస్తున్నట్లు సంస్థ నిర్వాహకులు తెలిపారు. వివరాలకు 9849643534 ఫోన్ చేసి సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో డ్వాబ్ ప్రధాన కార్యదర్శి పొనుగోటి చొక్కారావు, సంస్థ నిర్వాహకులు పరమేష్, రంగారావు, పోలిశెట్టి చంద్రశేఖర్, మోహన్ రావు, ఆలయ కమిటీ సభ్యులు, కొమిరిశెట్టి వెంకటయ్య, ఊరె కృష్ణయ్య, పుల్లారెడ్డి, శ్రీనివాస్ ఉన్నారు.

నేడు మాల్ బస్టాండ్‌లో బస్‌పాస్ మేళా

మాల్ : చింతపల్లి మండల పరిధిలోని మాల్‌బస్టాండ్‌లో వికలాంగులకు నేడు ఉచిత బస్‌పాస్ మేళా నిర్వహించనున్నట్లు దేవరకొండ ఆర్టీసీ డిపో మేనేజర్ రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు. వికలాంగులు ఉచిత బస్‌పాస్‌లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సదరం క్యాంప్ సర్టిఫికెట్ జిరాక్స్‌తో పాటు ఆధార్‌కార్డుజిరాక్స్, రెండు పాస్ ఫొటోలతో ఉదయం 9గంటల వరకు రావాలని తెలిపారు.



నామినేషన్ అందజేస్తున్న అభ్యర్థి లింగస్వామి, టీఆర్ఎస్ నాయకులు

టీఆర్ఎస్ అభ్యర్థి లింగస్వామి నామినేషన్

మునుగోడు : మండల పరిధిలోని కిష్టాపురం ఎంపీటీసీ ఉప ఎన్నికలు ఈనెల 11న జరుగనున్న నేపథ్యంలో ఆ స్థానానికి టీఆర్ఎస్ అభ్యర్థి కదిరే లింగస్వామి సోమవారం నామినేషన్ వేశారు. నామినేషన్ వేసేందుకు సోమవారం కిష్టాపురం నుంచి ఇప్పర్తి టీఆర్ఎస్ కార్యకర్తలంతా భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేశారు. అనంతరం ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజ్‌కుమార్‌కు లింగయ్య ఆ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి నామినేషన్ అందజేశారు. అంతకు ముందు టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బొడ్డు నర్సింహాగౌడ్, టీఆర్ఎస్ జిల్లా నాయకులు భవనం శ్రీనివాస్‌రెడ్డి బీఫాంను లింగయ్యకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మేడి నాగలక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్ బండా పురుషోత్తం రెడ్డి, టీఆర్ఎస్ జిల్లా కార్యదర్శులు గుర్రం సత్యం, భవనం శ్రీనివాస్‌రెడ్డి, దాడి శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ ఆకుల వెంకన్న, నాయకులు మేడి యాదయ్య, పుల వెంకన్న, బొజ్జ శ్రీను, కొత్త శంకర్, చీమల రాజు, బుడిద వెంకన్న, మునుకుంట్ల మల్లయ్య, కర్నాటి స్వామి పాల్గొన్నారు.

బీజేపీ అభ్యర్థి నామినేషన్..

మండల పరిధిలోని కిష్టాపురంలో ఎంపీటీసీ ఉప ఎన్నికల్లో పోటీ చేసేందుకు బీజేపీ అభ్యర్థి బొమ్మకంటి నర్సింహ సోమవారం ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజ్‌కుమార్‌కు నామినేషన్ అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి దర్శనం వేణు, మండలాధ్యక్షుడు బొడిగె అశోక్ గౌడ్, బీజేపీ రాష్ట్ర నాయకులు వేదాంతం గోపినాథ్, దుబ్బ జల్లయ్య, ఉదయ్ కృష్ణ, గజ్జల బాలరాజుగౌడ్, పందుల సుధాకర్, పందుల రాజేష్, బ్రహ్మచారి, పర్రె అంతిరెడ్డి పాల్గొన్నారు.

సీసీరోడ్ల నిర్మాణానికి రూ.10లక్షలు మంజూరు

శాలిగౌరారం : మండల పరిధిలోని పెర్కకొండారం గ్రామ అభివృద్ధికి జిల్లా కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ రూ.10లక్షలు మంజూరు చేసినట్లు గ్రామ సర్పంచ్ మర్రెడి మంజులరంగారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం కోసం సీబీఆర్ నిధుల నుంచి నిధులను మంజూరు చేసినట్లు తెలిపారు. నిధులు మంజూరు చేసిన కలెక్టర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఉచిత వైద్య శిబిరం

మిర్యాలగూడ అర్బన్ : పట్టణంలోని ఏడుకోట్లతండాలో ఇంటర్నేషల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి, సామాజికవేత్త డా. మునీర్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు అడావత్ నాగేశ్వర్‌నాయక్, గుగులోతు నాగేశ్వర్‌రావునాయక్, విజయ్‌కుమార్ రోగులను వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో దక్షిణ భారతదేశ అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ అధ్యక్షులు షేక్ గౌస్, రమేష్‌నాయక్, రషీద్ షరీఫ్, యాదగిరి, కృష్ణ, వెంకన్న, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా కొండయ్యనాయుడు

దామరచర్ల : గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా మండలంలోని ఇర్కిగూడేనికి చెందిన కొండయ్యనాయుడు ఎన్నికయ్యారు. దామరచర్లలో సోమవారం విలేకరులతో కొండయ్యనాయుడు మాట్లాడుతూ నల్లగొండలో జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రధానకార్యదర్శి యజ్ఞనారాయణ ఆధ్వర్యంలో ఎన్నుకున్నట్లు తెలిపారు.



హనుమాన్ మాలధారులతో ఎంపీపీ మల్లికార్జున్‌రెడ్డి

ఆధ్యాత్మిక భావం అలవర్చుకోవాలి : ఎంపీపీ

నార్కట్‌పల్లి : ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని ఎంపీపీ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని అక్కెనపల్లి గ్రామంలో హనుమద్గాయత్రి హోమాన్ని అర్చకులు కృష్ణమాచారి ఆధ్వర్యంలో హనుమాన్‌మాలధారులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ పాల్గొని మాట్లాడారు. కులమతాలకు అతీతంగా గ్రామంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ చిరబోయిన కుమారస్వామి, గాయం శ్యాంసుందర్ రెడ్డి, యాదయ్య, భక్తులు పాల్గొన్నారు.

'గౌతమి'లో ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్



వివిధ వేషధారణలో విద్యార్థులు

నకిరేకల్ : పట్టణంలోని గౌతమి ఇంగ్లిష్‌మీడియం హైస్కూల్‌లో సోమవారం ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్ నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు వివిధ వేషధారణలో ఆకట్టుకున్నారు. ఈసందర్భంగా కరస్పాండెంట్ బత్తుల వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తమనుతాము తీర్చిదిద్దుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ షేక్ ఉమర్, ఉపాధ్యాయులు హరీష్, డి. సైదులు, శంకర్, నాగరాజు, రమాదేవి, శ్రీదేవి, లావణ్య, మంజుల, రేణుక, ఉషారాణి, మాయ, కె. సైదులు, హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

'స్వయం ఉపాధిపై దృష్టి సారించాలి'



టెంట్‌హౌజ్‌ను ప్రారంభిస్తున్న మల్లేష్‌యాదవ్

కేతేపల్లి : స్వయం ఉపాధిపై యువత దృష్టి సారించాలని టీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు కంచుగట్ల మల్లేష్‌యాదవ్ అన్నారు. మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన టెంట్‌హౌజ్‌ను పలువురు పార్టీ నాయకులతో కలిసి సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో విద్యాకమిటీ చైర్మన్లు వంగాల జానయ్యగౌడ్, రాచకొండ సైదులుగౌడ్, నాయకులు కత్తుల వీరన్న, తండు సైదులుగౌడ్, షేక్ మహబూబ్అలీ, జూలూరి యాదగిరి, మాందాస్ భిక్షంగౌడ్, తదితరులు పాల్గొన్నారు.



నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సోమవారం చెర్వుగట్టు ఆలయంలో ఎంపీపీ మల్లికార్జున్‌రెడ్డి, సర్పంచ్‌లు,ఆలయకమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. - నార్కట్‌పల్లి



నార్కట్‌పల్లి : కేక్ కట్ చేస్తున్న చిన్నారులు



కట్టంగూర్ : పాఠశాలలో కేక్ కట్ చేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

అంబరాన్నంటిన నూతన సంవత్సర వేడుకలు

- నకిరేకల్ టీఆర్ఎస్ కార్యాలయంలో కేక్ కట్ చేసిన బండా నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం

కట్టంగూర్, నమస్తే తెలంగాణ : మండల వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలు సోమవారం అంబరాన్నంటేలా నిర్వహించారు. చిన్నాపెద్దా తేడా లేకుండా న్యూ ఇయర్ కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకొని ఆనందాన్ని పంచుకున్నారు. యువత పెద్ద ఎత్తున్న పటాకులు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. ఉదయం ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎస్ఐ రంజిత్ పూర్తి బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మాద యాదగిరి, ఎంపీపీ కొండ లింగస్వామి, వైస్ ఎంపీపీ బొడ్డుపల్లి జానయ్య, పీఏసీఎస్ చైర్మన్ నూక సైదులు. మాజీ జడ్పీటీసీ, ఎంపీపీ సుంకరబోయిన నర్సింహ, రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, సర్పంచ్‌లు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు...

మండల పరిధిలోని చిన్నపురి, కట్టంగూర్, అయిటిపాముల, కురుమర్తి, పామనుగుండ్ల, నారెగూడెం, బొల్లెపల్లి గ్రామాల్లోని చర్చిల్లో క్రైస్తవులు కేక్ కట్ చేసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో పెలోసెఫి పాస్టర్ల సంఘం మండలాధ్యక్షుడు మర్రి రాజు, పాస్టర్లు జాకోబ్, డేవిడ్, యెహోవాదాసు, కుమార్, అబ్రహం, జోసఫ్, జార్జి, క్రాంతిరాజు తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల : మండల ప్రజలు ఆనందోత్సాహాల నడుమ వేడుకలు నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతన సంవత్సరంలో అంతా మంచే జరగాలని భగవంతుడిని వేడుకున్నారు.

నకిరేకల్ : పట్టణంలోని మెయిన్‌సెంటర్‌లో యువకులు పెద్ద ఎత్తున బాణా సంచా కాల్చి సంబురాలు నిర్వహించారు. స్థానిక వెంకటేశ్వర, సాయిబాబా మందిరం, ఆంజనేయ, కనకదుర్గా, శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర అటవీ సంస్థ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం పట్టణంలోని టీఆర్ఎస్ కార్యాలయంలో ఉదయం కేక్ కట్ చేసి ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : మండల ప్రజలు వేడుకలను కోలాహలంగా నిర్వహించారు. ఉదయాన్నే మహిళలు ఇంటి ముంగిట రంగు రంగులతో రంగవల్లులతో తీర్చిదిద్దారు. విద్యార్థులు, యువకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

బండా, ఎమ్మెల్యేను కలిసిన మండల నాయకులు

నార్కట్‌పల్లి : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశాన్ని పలువురు పార్టీ మండల నాయకుడు సట్టు సత్తయ్య ఆధ్వర్యంలో ఎమ్మె ల్యే స్వగృహంలో వారిని కలి సి పుష్ప గుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల నాయకులు మేడి యాదయ్య, గడ్డం పశుపతి, మేడబోయిన ఐలయ్య తదితరులున్నారు.

కేతేపల్లి : మండలంలోని వివిధ గ్రామాల్లో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మహిళలు, చిన్నారులు ఇండ్ల ముందు రంగురంగులు వేసి 2018 సంవత్సరానికి స్వాగతం పలికారు. అనంతరం కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆయా గ్రామాల్లో జరిగిన వేడుకల్లో ఎంపీపీ గుత్తా మంజులమాధవరెడ్డి, జడ్పీటీసీ జటంగి లక్ష్మమ్మ, పలు పార్టీల నాయకులు బొజ్జ సుందర్, బడుగుల శ్రీనివాస్‌యాదవ్, కోట పుల్లయ్య, బొజ్జ చినవెంకులు, పలువురు ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



నకిరేకల్‌లో కేక్ కట్ చేస్తున్న బండా నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం



కేతేపల్లి : ఇంటి ఎదుట ముగ్గు వేసి రంగులు అద్దుతున్న మహిళ

టీఆర్ఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న బండా నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే వీరేశం

నకిరేకల్ : టీఆర్ఎస్ మండల నాయకుల ఆధ్వర్యంలో రూపొందించిన-2018 నూతన సంవత్సర క్యాలెండర్‌ను రాష్ట్ర అటవీ కార్పొరేషన్ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం స్థానిక పార్టీ కార్యాలయం సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో పూజర్ల శంభయ్య, తొనుపునూరి శంకరయ్య, పట్టణ అధ్యక్షుడు కొండ వెంకన్న, సోమా యాదగిరి, గాదగోని కొండయ్య, వీర్లపాటి రమేష్, ఉపసర్పంచ్ మంగినపల్లి రాజు, పెండెం సదానందం, గుండెబోయిన యాదగిరి, బోగాది సత్యనారాయణరెడ్డి, యానాల లింగారెడ్డి, వెంకటరాంరెడ్డి, కందాళ సత్తిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మాదగోని సైదులు, చనగాని కృష్ణ, లవకుమార్, చనగాని జ్యోతిబసు తదితరులు పాల్గొన్నారు.

'కల్యాణలక్ష్మి'ని సద్వినియోగం చేసుకోవాలి

- బండా నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్ : నిరుపేద ఆడపడుచులు కల్యాణలక్ష్మి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర అటవీ కార్పొరేషన్ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కోరారు. పట్టణంలోని పన్నాలగూడెంకు చెందిన పాటి చంద్రకళకు కల్యాణలక్ష్మి నుంచి మంజూరైన చెక్కు ను సోమవారం వారు లబ్ధిదారురాలికి అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్రనాయకుడు పూజర్ల శంభయ్య, మం డల, పట్టణ పార్టీ అధ్యక్షులు పల్‌రెడ్డి నర్సింహారెడ్డి, కొండ వెంకన్న,ఉపసర్పంచ్ మంగినపల్లి రాజు, సోమా యాదగిరి, గాదగోని కొండయ్య, రాచకొండ వెంకన్న, యానాల శేఖర్‌రెడ్డి, బొక్క చంద్రారెడ్డి, యాసారపు శ్రీను, చెవుగోని శంకర్, గుండెబోయిన యాదగిరి, వీర్లపాటి రమేష్, యానాల లింగారెడ్డి, కదిరె రమేష్ పాల్గొన్నారు.



లబ్ధిదారుకు చెక్కు అందజేస్తున్న బండా నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే వీరేశం

నల్లగొండ
ntnews.com ntnalgonda.com

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు




క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డిపక్కన కలెక్టర్ ఉప్పల్, మంత్రికి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎస్పీ శ్రీనివాసరావు





మంత్రికి శుభాకాంక్షలు తెలుపుతున్న ఆర్డీఓ, అధికారులు, టీఎన్‌జీఓస్ నాయకులు

- కేకులు కట్‌చేసి శుభాకాంక్షలు తెలుపుకున్న ప్రజలు
- ఆలయాలకు పోటెత్తిన భక్తులు
- మంత్రి జగదీష్‌రెడ్డికి ఎమ్మెల్యేలు, అధికారులు, నాయకుల శుభాకాంక్షలు

నల్లగొండకల్చరల్ : నూతన సంవత్సర సంబురాలు జిల్లా కేంద్రంలో అంబరాన్నంటాయి. సోమవారం ఉదయం పలుచోట్ల కేసులు కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతో పట్టణంలోని పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. రామగిరిలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో కలెక్టర్ డా. గౌరవ్ ఉప్పల్, ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకటరెడ్డిలతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పూజలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ బుర్రి చైతన్య శ్రీనివాస రెడ్డి, ఈఓ మొకిరాల రాజేశ్వరశర్మలు కలెక్టర్ దంపతులకు ప్రసాదం అందజేశారు.

చారుమతి ఆశ్రమంలో మంత్రి సతీమణి స్వెట్టర్లు పంపిణీ

పానగల్‌లో గల చారుమతి చైల్డుకేర్ సెంటర్‌లో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సతీమణి సునీత కేక్ కట్ చేశారు. అనంతరం పిల్లలకు స్వెట్టర్లు, స్వీట్లు పంపిణీ చేశారు. అన్నదానం నిర్వహించారు. ఆమె వెంట ఐసీడీఎస్ ఆర్గనైజర్ మాలే శరణ్యారెడ్డి, తదితరులు ఉన్నారు.

మంత్రి నివాసంలో ..

జిల్లా కేంద్రంలోని మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి నివాసంలో నిర్వహించిన ఉత్సవాల్లో కలెక్టర్ గౌరవ్ ఉప్పల్, ఎస్పీ శ్రీనివాసరావు, అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశంతో కలిసి మంత్రి కేక్ కట్ చేశారు. మంత్రికి ఎమ్మెల్యేలు వేముల వీరేశం, గాదరి కిషోర్, కలెక్టర్ గౌరవ్ ఉప్పల్, ఎస్పీ శ్రీనివాసరావు, డీఎస్పీ సుధాకర్, పలువురు సీఐలు, ఎస్ఐలు, టీఆర్ఎస్ నియోజక వర్గ ఇన్‌చార్జి కంచర్ల భూపాల్‌రెడ్డితో పాటు పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.



బార్ అసోసియేషన్‌లో కేక్ కట్ చేస్తున్న జడ్జి తిరుమల్‌రావు



గ్రంథాలయంలో కేక్‌కట్ చేస్తున్న చైర్మన్ రేఖల భద్రాద్రి



విద్యార్థులకు స్వెట్టర్లు అందిస్తున్న మంత్రి సతీమణి సునీత



ఎంపీ గుత్తా నివాసంలో కేక్‌కట్ చేస్తున్న తిప్పర్తి ఎంపీపీ పాశం

- కేక్ కటింగ్స్



నల్లగొండలోని న్యూస్కూల్‌లో కేక్‌కట్ చేస్తున్న అనంతరెడ్డి



చర్చిలో కేక్‌కట్ చేస్తున్న క్రైస్తవులు



సెయింటినరీ చర్చిలో నూతన సంవత్సర వేడుకలు



ఎమ్మెల్యే కోమటిరెడ్డికి పలువురి శుభాకాంక్షలు

- ప్రత్యేక పూజలు



రామాలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న కలెక్టర్ కుటుంబ సభ్యులు



పంచముఖ హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు

- శుభాకాంక్షలు



తిప్పర్తి జడ్పీటీసీ తండుకు శుభాకాంక్షలు తెలుపుతున్న బీసీ సంఘం నాయకులు



కంచర్లకు శుభాకాంక్షలు తెలుపుతున్న విద్యార్థి నాయకులు

బెటాలియన్‌లో నూతన సంవత్సర వేడుకలు

రామగిరి: నల్లగొండ సమీపంలోని అన్నెపర్తి వద్ద గల 12వ బెటాలియన్‌లో సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. చేశారు. అంతకు ముందు బెటాలియన్ కమాండెంట్ శ్రీనివాస్‌కుమార్ కలెక్టర్ డాక్టర్ గౌరవ్ ఉప్పల్‌ను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు వెంకన్న, లక్ష్మారెడ్డి, ఆర్ఎస్ఐ శ్రీరాముల నాగేశ్వర్‌రావు, సతీష్, యాదగిరి, రాజేందర్, సంపత్, దస్రు, రాజన్న, బెటాలియన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

నీలగిరి : తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన 2018 క్యాలెండర్, డైరీని సంఘం రాష్ట్ర కార్యదర్శి పన్నాల గోపాల్‌రెడ్డి సోమవారం శ్రామిక భవన్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి సంఘం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె. రత్నయ్య, చిలువేరు సత్యనారాయణ, ఎన్.బుచ్చిరెడ్డి, తోట నర్సింహాచారి, జ్వాల వెంకటేశ్వర్లు, యాదగిరి, నటరాజ్, తదితరులు పాల్గొన్నారు.

చారుమతిలో దూదిమెట్ల బాలరాజ్ జన్మదిన వేడుకలు

రామగిరి: నల్లగొండలోని చారుమతి చైల్డ్ కేర్ సెంటర్‌లో సోమవారం విద్యార్థి జేఏసీ నేత దూదిమెట్ల బాలరాజ్‌యాదవ్ జన్మదిన వేడుకలను సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పిల్లలకు స్వీట్లు అందజేశారు. కార్యక్రమంలో నోముల తేజ్‌కుమార్, శంకర్, రాజ్, సంస్థ మేనేజర్ భీమనపల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



సీఎం కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న సబ్‌రిజిస్ట్రార్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర చైర్మన్ విష్ణువర్ధన్, తదితరులు

మంత్రిని కలిసిన టీఆర్ఎస్ నాయకులు

మాడ్గులపల్లి : టీఆర్ఎస్ నాయకుడు కట్ట సిద్దార్థరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ మండల నాయకులు ఆదివారం రాత్రి విద్యుత్ ఎస్సీ, అభివృద్ధిశాఖల మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డిని హైదరాబాద్‌లో కలిశారు. వరద కాల్వ పనులు నిర్వహించాలని ఈ సందర్భంగా వారు మంత్రిని కోరారు. దీనికి స్పందించిన మంత్రి త్వరలో వరద కాల్వ పనులు మొదలు ప్రారంభించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో కట్ట అనంతరెడ్డి, వెన్న కోటిరెడ్డి, కట్ట సత్యనారాయణరెడ్డి, వెంకట్‌రెడ్డి, గణేష్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.



మంత్రి జగదీష్‌రెడ్డిని కలిసిన టీఆర్ఎస్ నాయకులు

కలెక్టర్‌కు పలువురి శుభాకాంక్షలు





కలెక్టర్ గౌరవ్ ఉప్పల్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న డీఎస్పీ సుధాకర్, పోలీసులు, డీఈఓ చైతన్య, జడ్పీ సీఈఓ హనుమానాయక్

నీలగిరి : నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టర్‌గౌరవ్ ఉప్పల్ క్యాంపు కార్యాలయానికి వివిధ శాఖల అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్, జేసీ నారాయణరెడ్డితో కలిసి కేక్‌కట్ చేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో జేసీ నారాయణరెడ్డి , డీఆర్ఓ కీమ్యా నాయక్, డీఆర్‌డీఓ అంజయ్య, జిల్లా పౌరసరఫరాల అధికారి ఉదయ్‌కుమార్, డీఎం సివిల్ సప్లయ్ భాస్కర్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి నరోత్తమ్ రెడ్డి, కలెక్టరేట్ ఏఓ మోతీలాల్, బీసీ సంక్షేమ అధికారి లక్ష్మణాచారి, ఏబీసీడబ్ల్యూఓ జి.జ్యోతి, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి వెంకటేశ్వర్లు, డీఆర్‌డీఓ అంజయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ పాపారావు, జిల్లా జడ్జి తిరుమల్‌రావు, హౌసింగ్ పీడీ రాజ్‌కుమార్, జడ్పీ సీఈఓ హనుమానాయక్, డీఈఓ చైతన్య, డీఎస్పీ సుధాకర్, పీఆర్‌టీయూ నాయకులు సుంకరి భిక్షంగౌడ్, ప్రధాన కార్యదర్శి బసిరెడ్డి రవీందర్‌రెడ్డి, టీజీఓస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గోనెమోహన్‌రావు, శ్రీనివాసమూర్తి, టీఎన్‌జీఓస్ జిల్లా అధ్యక్షుడు ఏడుదొడ్ల వెంకటరాంరెడ్డి, పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపాల సత్యనారాయణరెడ్డి, నాయకులు కొప్పు రాంబాబు, ఆర్డీఓ వెంకటాచారి, ఎంఆర్ఓ విజయ్‌కుమార్, మైనార్టీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు డా.ఎ.ఎ.ఖాన్, నాయకులు ఎ. విశ్వేశ్వర్‌రావు, శ్రావణ్‌కుమార్, నర్సింహాచారి, కమలాద్రి, ఎల్లంపల్లి రాజయ్య, జిల్లా లింగమ్మరాజమల్లయ్య,

ఎండీ. జానిమియా, ఎల్.బి. శాస్త్రి, దయాకర్ రెడ్డి , శైలజ, తిప్పర్తి తహసీల్దార్ పందిరి వెంకటేశ్వరమూర్తి తదితరులు ఉన్నారు.



శుభాకాంక్షలు తెలుపుతున్న డీఆర్‌డీఓ అంజయ్య



డైరీ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ఉప్పల్



ఎస్పీకి శుభాకాంక్షలు తెలుపుతున్న చొక్కారావు

3 నుంచి నిరుద్యోగ యువతకు శిక్షణ

కనగల్ : స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో మండలంలోని రేగట్టే గ్రామంలో ఈ నెల 3వ తేదీ నుంచి నిరుద్యోగ యువతకు శిక్షణ ఇవ్వనున్నట్లు సంస్థ డైరెక్టర్ విజయ్ భాస్కర్‌రెడ్డి తెలిపారు. సోమవారం గ్రామంలో గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ యువకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ యువకులకు 10 రోజుల పాటు డైరీ ఫాం, వర్మికంపోస్ట్ తయారీ విధానంపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షణ పొందిన వారికి సర్టిఫికేట్లు ఇవ్వడంతో పాటు రుణాలు మంజూరు చేసేందుకు కృషిచేస్తామన్నారు. ఈ అవకాశన్ని గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కో ఆర్డినేటర్ జనార్ధన్, ఎర్రొల్ల సురేష్, రైతు సమతి గ్రామ కన్వీనర్ దోమ్మెటి అంజయ్య, జిల్లా నాగరాజు, బొడ్డు ఖాసీం, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న విజయభాస్కర్‌రెడ్డి

పేద మహిళలకు చీరల పంపిణీ



చీరలు పంపిణీ చేస్తున్న అనంతరెడ్డి, ఏఎస్ఐ

మాడ్గులపల్లి : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మాడ్గులపల్లి మాజీ సర్పంచ్ జూలకంటి అనంతరెడ్డి సోమవారం మండల కేంద్రంలోని పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నూతన సంవత్సరం రోజున తాను చీరలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్ఐ జయరాజు, జూలకంటి కమలమ్మ, టీఆర్ఎస్ నాయకులు వివేక్‌రెడ్డి, కట్ట గణేష్, తదితరుల పాల్గొన్నారు.

మండలాభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే కోమటిరెడ్డి

తిప్పర్తి : మండలాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని రాజుపేట, జోనగడ్డలగూడెం గ్రామాల్లో ఏసీడీపీ నిధులతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ల పనులు ప్రారంభించారు. యాదవులకు గంగదేవమ్మ గుడిని నిర్మిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం జొన్నగడ్డలగూడెం గ్రామంలోని చర్చిలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో పాశం సంపత్ రెడ్డి, జూకూరి రమేష్, సర్పంచ్ పద్మ, కోఆప్షన్ సభ్యులు ఎస్.కె రహీం, ఎంపీటీసీలు కిన్నెర అంజీ, వెంకటేశ్వర్లు, వివిద గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వెంకట్‌రెడ్డి

ఫొటో, వీడియో గ్రాఫర్స్ క్యాలెండర్ ఆవిష్కరణ

రామగిరి : నల్లగొండ జిల్లా ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 2018 క్యాలెండర్‌ను హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో సోమవారం గవర్నర్ నర్సింహన్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో గవర్నర్ సతీమణితో పాటు సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీమన్నారాయణ, కార్యదర్శి వెంకన్న, మల్లేష్, రూపేందర్, పున్న రామకృష్ణ, గుమ్మడవెల్లి శ్రీనివాస్, యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న గవర్నర్ నరసింహన్ దంపతులు